# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 16-10-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 59 పేజీలు:6 వెల: రూ.1/-


## పండుగ సీజన్‌లో స్పెషల్ ట్రెయిన్స్.. నడుపుతామంటున్న రైల్వే అధికారులు

హైదరాబాద్, అక్టోబర్ 15: పండుగ సీజన్‌లో అదనపు రద్దీని క్లియర్ చేయడానికి, వాఅఖీ వివిధ గమ్యస్థానాల మధ్య ప్రత్యేక రైళ్లను నడపనుంది. రైలు నెం –07481 (తిరుపతి ? సికింద్రాబాద్) తిరుపతి నుండి రాత్రి 9.10 గంటలకు బయలుదేరి ఉదయం 9.30 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది మరియు ప్రయాణం తేదీ అక్టోబర్ 16. రైలు నెం –07482 (సికింద్రాబాద్–తిరుపతి) సికింద్రాబాద్ నుండి సాయంత్రం 6.20 గంటలకు బయలుదేరుతుంది. తిరుపతికి ఉదయం 6.40 గంటలకు చేరుకుంటుంది. ప్రయాణం తేదీ అక్టోబర్ 17.ఈ ప్రత్యేక రైళ్లు రేణిగుంట, కడప, ఎర్రగుంట్ల, తాడిపత్రి, గుంతకల్లలో ఆగుతాయి. మంత్రాలయం, రాయచూర్, తాండూరు, వికారాబాద్, లింగంపల్లి మరియు బేగంపేట స్టేషన్లు ఇరువైపులా ఉన్నాయి. రైలు నెం – 07479 (సికింద్రాబాద్ – కటక్) సికింద్రాబాద్ నుండి రాత్రి 9.25 గంటలకు బయలుదేరి సాయంత్రం 5.35 గంటలకు కటక్ చేరుకుంటుంది మరియు ప్రయాణం తేదీ అక్టోబర్ 17. రైలు నెం – 07480 (కటక్ – సికింద్రాబాద్) కటక్ నుండి రాత్రి 1130 గంటలకు బయలుదేరుతుంది. సికింద్రాబాద్‌కు సాయంత్రం 6.50 గంటలకు చేరుకుంటుంది మరియు ప్రయాణం తేదీ అక్టోబర్ 18. ఈ ప్రత్యేక రైళ్లు నల్గొండ, మిర్యాలగూడ, నడికుడే, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, తుని, అనకాపల్లి, దువ్వాడ, కొత్తవలస, కొత్తవలస, కొత్తవలసలో ఆగుతాయి. విజయనగరం, చీపురుపల్లి, శ్రీకాకుళం రోడ్, పలాస, బ్రహ్మపూర్, ఖుర్దా రోడ్ మరియు భువనేశ్వర్ రైల్వే స్టేషన్‌లు రెండు వైపులా ఉంటాయి. ఈ ప్రత్యేక రైళ్లలో 2ఏసీ, 3ఏసి, స్లీపర్ మరియు జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉంటాయి.

## బీజేపీకి ఓటేస్తే మీటర్లు పెట్టొచ్చని రాసిచ్చినట్లే: మంత్రి సబిత



హైదరాబాద్, అక్టోబర్ 15:మునుగోడు ఉపఎన్నికల ప్రచారంలో టీఆర్ఎస్ దూసుకుపోతున్నది. నియోజకవర్గ వ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి నాంపల్లి మండలంలోని పసునూరులో పార్టీ అభ్యర్థి కూసుకుంట్లకు మద్దతుగా ప్రచారం చేశారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే తమ అస్త్రాలన్నారు. బీజేపీ నిరంకుశ విధానాలను ఎక్కడికక్కడ ఎండగడుతున్నామని చెప్పారు. ఆ పార్టీకి ఓట్లేస్తే మీటర్లు పెట్టాలని రాసిచ్చినట్లే అవుతుందన్నారు. అందువల్ల అన్నదాతలు జాగ్రత్తగా ఉండాలని, ఎట్టిపరిస్థితిలో బీజేపీని అడుగు పెట్టనివ్వొద్దని సూచించారు. ముఖ్యంగా మహిళలు.. పెంచిన గ్యాస్ ధరలను గుర్తుపెట్టుకొని బీజేపీ వాళ్లకు బుద్ధిచెప్పాలన్నారు.

## నరబలి వ్యవహారంపై కేరళ సీఎస్, డీజీపీకి ఎన్‌హెచ్‌ఆర్‌సీ నోటీసులు

తిరువనంతపురం, అక్టోబర్ 15: కేరళలోని పతనంతిట్ట నరబలి వ్యవహారంలో సిట్ దర్యాప్తు జరుపుతున్నది. హత్య కేసులో పోలీసులు ఇప్పటి వరకు ముగ్గురి అరెస్టు చేశారు. సిట్ శనివారం ఇద్దరు నిందితులు భగవాల్ సింగ్, లైలా ఇంటికి చేరుకొని విచారించి, ఆధారాలు సేకరించింది. ప్రత్యేక జాగిలాలతో నిందితులిద్దరి ఇంటి నుంచి సిట్ కీలక ఆధారాలను సేకరించింది.

అంతకు ముందు పోలీసుల విచారణలో భగవాల్ సింగ్ కీలక సమాచారాన్ని పోలీసులకు చెప్పాడు. పోలీసుల వివరాల ప్రకారం.. నిందితుడు భగవాల్ సింగ్ తనను తాను డాక్టర్‌గా చెప్పుకునేవాడు.

అంతేకాకుండా పలు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అలాగే పలు సామాజిక కార్యక్రమాల్లోనూ పాల్గొన్నాడు. ప్రస్తుతం ఈ కేసులో నిందితులు ముగ్గురు జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఈ ఘటనను జాతీయ మానవ హక్కుల సంఘం సీరియస్‌గా తీసుకున్నది. వ్యవహారంపై కేరళ చీఫ్ సెక్రెటరీ, డీజీపీకి నోటీసులు జారీ చేసింది. కేసు విచారణ స్థితి, బాధిత కుటుంబాలకు చెల్లించిన పరిహారం సహా ఈ వ్యవహారంలో పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని ఆదేశించింది. మరో వైపు నరబలిని సీపీఐ (ఎం) తీవ్రంగా ఖండించింది.

మూఢనమ్మకాలను అరికట్టేందుకు కఠిన చట్టాలు తీసుకురావాలని, ఉన్న చట్టాలను కఠినంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కేరళలోని పతనంతిట్ట జిల్లాలో ఇటీవల ఇద్దరు మహిళలను నరబలి ఇచ్చిన విషయం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఆర్థిక సహాయం పేరుతో మహిళలను కిడ్నాప్ చేసి కిరాతకంగా హత్య చేశారు. మృతదేహాలను ముక్కముక్కలు నరికి భూమిలో పాతిపెట్టారు. ఈ కేసులో ముగ్గురిని అరెస్టు చేశారు. ఈ కేసులో భగవల్ సింగ్ అతని భార్య లైలాతో పాటు ప్రధాన నిందితుడు మహ్మద్ షఫీ అరెస్టు చేయగా.. మృతులను పద్మ, రోస్లిన్‌గా గుర్తించారు.

## యువతితో అసభ్య ప్రవర్తన.. 24 గంటల్లో నిందితుడి అరెస్ట్

థానే, యువతి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఓ ఆటో డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడి జాడ కోసం ముమ్మరంగా గాలించారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితుడి వివరాలు తెలుసుకుని.. శనివారం నవీ ముంబైలోని దిగాలో అతడిని అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. థానేలో శుక్రవారం ఉదయం 22 ఏండ్ల యువతి ఇంటి నుంచి కాలేజీకి వెళ్తుండగా రోడ్డు పక్కన ఒక ఆటో డ్రైవర్ ఆటో ఆపుకుని కూర్చున్నాడు.యువతి తన సమీపంలోకి రాగానే ఆమెను ఉద్దేశించి బూతు వ్యాఖ్యలు చేశాడు. ఆ మాటలు విన్న యువతి ఏమన్నావంటూ ఆటో డ్రైవర్‌ను నిలదీసింది.దాంతో ఆటో డ్రైవర్ ఆమె చేయి పట్టుకుని దగ్గరికి లాక్కున్నాడు. ఆమెపట్ల మరింత అసభ్యంగా ప్రవర్తించాడు. యువతి గట్టిగా అరవడంతో పారిపోయేందుకు ఆటోను స్టార్ట్ చేశాడు. వెళ్లనివ్వకుండా యువతి అతని చేయి పట్టుకోగా నిందుతుడు ఆటోను మూవ్ చేశాడు. దాదాపు అరకిలోమీటర్ దూరం వరకు ఆమెను ఆటోతో ఈడ్చుకెళ్లాడు. అనంతరం యువతి పట్టు కోల్పోవడంతో పారిపోయాడు.

ఈ ఘటనలో స్వల్పంగా గాయపడిన బాధితురాలు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితుడి వివరాలు రాబట్టారు.

### చరిత్రలో నేటినిజం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం



క॥ శ్రమయును నష్టము నైన
సుమలమ్మక చిత్రసీమ కాళ్ళకు నిలువన్
కమలాక్షుడు గరిమించెను
విమలయశస్సును రఘుపతి వెంకయ్యా పయిన్॥

(అక్టోబర్ 15 రఘుపతి వెంకయ్య జయంతి...)



–రాధశ్రీ
సెల్:9494481210

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

# ఒక్క రాజగోపాల్ రెడ్డి ధనవంతుడైతే.. రైతుల ఆదాయం పెరగదు : మంత్రి కేటీఆర్

రంగారెడ్డి, అక్టోబర్ 15:కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వంపై టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని మన్నెగూడలో ఏర్పాటు చేసిన మునుగోడు రైతు సన్నాహక సదస్సులో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. బీజేపీని అధికారంలోకి తీసుకొస్తే.. రైతు ఆదాయం డబుల్ చేస్తానని మోదీ చెప్పిండు.

ఒకే ఒక్క వ్యక్తి ఆదాయం పెరిగింది. అదానీ ఆదాయం పెరిగింది.. దేశమంతా పేదరికంలో ఉండిపోయింది. ఒక్కరో, ఇద్దరో ధనవంతులైతే దేశ సంపద పెరుగుతదని మోదీ ప్రభుత్వం అనుకుంటుంది. ఈ నల్లగొండ జిల్లాలో రాజగోపాల్ రెడ్డి ఒక్కడు ధనవంతుడైతే మొత్తం నల్లగొండ జిల్లా అంతా బాగుపడుతదని మోదీ అనుకుంటున్నాడు. ఒక్కడు ధనవంతుడైతే దేశ సంపద పెరగదు. ఒక్క రాజగోపాల్ రెడ్డి ధనవంతుడైతే.. నల్లగొండ రైతుబిడ్డల ఆదాయం పెరగదు మోదీ. రూ. 18 వేల కాంట్రాక్ట్ మా నల్లగొండ జిల్లా అభివృద్ధికి ఇవ్వాలని చెప్పాం. పోటీ నుంచి తప్పుకుంటామని చెప్పాం. కానీ బీజేపీ నాయకుల నుంచి ఉలుకు లేదు, స్పందన లేదని కేటీఆర్ పేర్కొన్నారు.

### రైతులందరిది ఒకే కులం, ఒకే మతం

తెలంగాణలో ఉన్నట్టు వ్యవసాయం, రైతు పథకాలు ఏ రాష్ట్రంలో కూడా లేవు అని కేటీఆర్ గుర్తు చేశారు. ఎద్దు ఏడ్చిన ఎవుసం బాగుపడదు. రైతు ఏడ్చిన రాజ్యం బాగుండదని పెద్దలు చెప్పారు. మిగతా రాష్ట్రాల్లో రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు. ఆ రైతుల కన్నీరు తుడిచే నాయకుడు లేడు. రైతులు, వ్యవసాయం, సాగునీరు గురించి ఆలోచించేది కేసీఆర్ ఒక్కరు మాత్రమే. రైతుకు కులం, మతం ఉండదు. మనందరిది ఒకే కులం, మతం అని చెప్పడానికే ఆకుపచ్చ కండువాను ధరిస్తాం. ఈ కండువాను రైతుల ఓట్లు దండుకోవడానికి వాడుకున్నారు అని కేటీఆర్ నిప్పులు చెరిగారు.

### రైతులను ఆదుకున్నది కేసీఆర్ మాత్రమే..

రైతుల కష్టాలు అవగాహన చేసుకుని, ఆదుకున్న నాయకులు ఎవరూ లేరు. కానీ సీఎం కేసీఆర్ మాత్రమే రైతులను ఆదుకున్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారు. ఇవాళ చాలా మంది చాలా మాటలు మాట్లాడుతున్నారు. నిన్న మొన్న వచ్చినోళ్లు కూడా కేసీఆర్‌ను తిడుతున్నారు.

ఒక్కసారి పదేండ్లు వెనక్కి వెళ్దాం. కాలిపోయిన మోటార్లు.. పేలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంట్ కోతలు.. చార్జీల మోతలు, పోలీసు స్టేషన్లలో విత్తనాలు.. ఎరువుల కోసం లైన్లలో చెప్పులు ఆనాటి దుస్థితి. రైతు ఆత్మహత్యలు కూడా మన మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలో అధికంగా జరిగేవి. కానీ ఇప్పుడు వరిధాన్యం పండించడంలో ఉమ్మడి నల్లగొండ అగ్రభాగాన ఉందన్నారు. మా రైతు బిడ్డ సీఎం అయ్యాక రైతుల పరిస్థితి మారింది. ఇవాళ తెలంగాణలో కరెంట్ కోతల్లేవు. పదేండ్ల కింద రోజుకు పది గంటలు కరెంట్ పోతే అడిగినోళ్లు లేరు. కానీ ఇప్పుడు పది నిమిషాలు కరెంట్ పోతే పడిరానోళ్లు ఎగిరెగిరి పడుతున్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా వ్యవసాయానికి ఉచితంగా కరెంట్ ఇవ్వడం లేదు. ఒకవేళ అలా ఇస్తున్న రాష్ట్రం ఉంటే చూపించాలని ప్రతిపక్ష నేతలకు కేటీఆర్ సవాల్ విసిరారు.

## రాష్ట్రంలో మలబార్ జెమ్స్ రూ. 750 కోట్ల పెట్టుబడులు

హైదరాబాద్, అక్టోబర్ 15:రంగారెడ్డి జిల్లా పరిధిలోని మహేశ్వరంలో మలబార్ జెమ్స్, జ్యువెలరీ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌కు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు.

మలబార్ జెమ్స్ ఈ కంపెనీ ద్వారా రూ. 750 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. 2,750 మందికి ఉపాధి అవకాశాలు కల్పించనుంది. ఇప్పటికే తెలంగాణలో 17 రిటైల్ షోరూమ్స్‌ను ప్రారంభించింది. వెయ్యి మందికి పైగా ఉపాధి అవకాశాలను కల్పించింది. ఈ షోరూమ్స్‌ను విస్తరించేందుకు కంపెనీ చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

మలబార్ జెమ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ శంకుస్థాపన కార్యక్రమంలో పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజన్, పరిశ్రమల డైరెక్టర్ డీ కృష్ణ భాస్కర్, మలబార్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ అహ్మద్ ఎంపీ, వైస్ చైర్మన్ అబ్దుల్ సలాం కేపీ పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం : తలసాని



హైదరాబాద్, అక్టోబర్ 15:ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని పశు సంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన జెక్ కాలనీలో పర్యటించారు. మొదట జెక్ కాలనీ వాసులు తమ అవసరాల కోసం లీజుపై ఇవ్వాలని కోరుతున్న వక్ఫ్ బోర్డ్‌కు చెందిన స్థలాన్ని.. వక్ఫ్‌బోర్డు చైర్మన్ మసి ఉల్లాఖాన్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం జెక్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీ ప్రజలతో ఏర్పాటు చేసిన సభలో మంత్రి శ్రీనివాస్ యాదవ్, కలెక్టర్ అమయ్ కుమార్, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్, వాటర్ వర్క్స్ ఎండీ దాన కిశోర్‌తో పాటు వివిధశాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

సుమారు రెండు గంటలకుపైగా జరిగిన సమావేశంలో కాలనీ ప్రజలు పూర్తిస్థాయిలో పాల్గొని పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ప్రధానంగా ప్రతి ఆదివారం ఎర్రగడ్డ సంత నిర్వహణ లో భాగంగా జెక్ కాలనీలో కూడా ఇష్టానుసారంగా దుఖాణాలు ఏర్పాటు చేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, కాలనీ ప్రజల అవసరాల కోసం స్థలాన్ని కేటాయించాలని, అంతర్గత రహదారుల అభివృద్ధి, డ్రైనేజి తదితర పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కాలనీలోని అన్ని సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని ప్రకటించారు.

ఎర్రగడ్డ సంతతో కలుగుతున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపుతామని ప్రకటించగా.. చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం జీహెచ్ఎంసీ, పోలీస్, ట్రాఫిక్ పోలీస్ అధికారులు సంతను సందర్శించి.. ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీపావళి పండుగ తర్వాత సమస్య శాశ్వత పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడుతామని హామీ ఇచ్చారు.

కాలనీ ప్రజల అవసరాల కోసం వక్ఫ్ బోర్డ్‌కు చెందిన స్థలాన్ని వీలైనంత త్వరగా లీజుపై కేటాయించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీలో ఉన్న పార్క్‌ను నెలరోజుల్లో అభివృద్ధి చేసి, అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం పని చేస్తున్నామన్నారు. సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలో రూ.1600కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు.

## టిఆర్ఎస్‌లో చేరిన మునుగోడు నేత పల్లె రవికుమార్ గౌడ్ దంపతులు

హైదరాబాద్, అక్టోబర్ 15:కేటీఆర్ తో హైదరాబాద్ లో భేటీ అయ్యారు మునుగోడు కాంగ్రెస్ నేత పల్లె రవికుమార్ గౌడ్ దంపతులు. రవికుమార్ గౌడ్ భార్య కల్యాణి ప్రస్తుతం చండూరు ఎంపీపీగా కొనసాగుతుంది.పార్టీ కండువా కప్పి పల్లె రవి దంపతులను టిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు.ఉద్యమ కాలం నుంచి మాతో కలిసి పని చేసిన పల్లె రవికుమార్ మళ్లీ తెరాసా పార్టీ కుటుంబంలోకి రావడం సంతోషంగా ఉందన్నారు కేటీఆర్. ప్రస్తుతం కీలకమైన మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా పార్టీ గెలుపు కోసం టిఆర్ఎస్ లో చేరేందుకు ముందుకు వచ్చిన పల్లె రవికుమార్ కు ధన్యవాదాలు తెలిపారు. పాత మిత్రుడు పల్లె రవికుమార్ కి కచ్చితంగా భవిష్యత్తులో మరిన్ని మంచి రాజకీయ అవకాశాలను పార్టీ కల్పిస్తుందన్నారు.మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో పాటు తెరాసా నేతలు కర్నె ప్రభాకర్, బొంతు రామ్మోహన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం.. ఈ పెను తుపానుకు 'సిత్రాంగ్'గా నామకరణం




అమరావతి: అక్టోబర్ 15:ఏపీకి తుపాను ముప్పు పొంచి ఉంది. ఈ నెల 18వ తేదీన ఉత్తర అండమాన్ సముద్రంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడనుందని, ఇది క్రమేపీ బలపడి 20వ తేదీ నాటికి అల్పపీడనంగా మారుతుందని వాతావరణ శాఖ తెలిపింది. ఇది తీవ్ర వాయుగుండంగా బలపడి ఆంధ్రప్రదేశ్? దిశగా పయనించనున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో అది తుపానుగా, పెను తుపానుగా మారే చాన్సెస్? ఎక్కువున్నాయని వాతావరణ శాఖ తెలిపింది.

కాగా, ఈ వాయుగుండం తుపానుగా మారితే దీన్ని 'సిత్రాంగ్' అని పిలుస్తారని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇది సూపర్ సైక్లోన్ గా మారితే దీని ప్రభావం ఏపీ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, తెలంగాణ రాష్ట్రాలపై కూడా అధికంగానే ఉంటుందని అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో భారీ వర్షాలు, వరదలు సంభవించే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. కాగా, 'సిత్రాంగ్' అనే పేరును థాయ్‌లాండ్ సూచించింది. థాయ్ భాషలో 'సిత్రాంగ్' అంటే 'వదలనిది' అని అర్థం. అయితే.. ఈ సిత్రాంగ్? తుపానుపై నేషనల్? డిజాస్టర్? రెస్పాన్స్? ఫోర్స్? (ఔఆఖీఈ) బృందాలు కూడా అప్రమత్తంగా ఉన్నట్టు ట్విట్టర్? ద్వారా తెలుస్తోంది. తుపాను ప్రభావిత రాష్ట్రాలకు ఇప్పటికే అప్రమత్తంగా ఉండాలని మెస్సేజ్? కూడా అందింది.

## బాసర ఆలయంలో తాత్కాలిక మరమ్మతులు

నిర్మల్, అక్టోబర్ 15:ప్రముఖ పుణ్యక్షేత్రం బాసర సరస్వతీ దేవి ఆలయంలో అధికారులు మరమ్మతులు చేపట్టారు. శిథిలావస్థకు చేరుతున్న మంటపాలు, స్లాబ్‌లకు తాత్కాలిక మరమ్మతులు చేస్తున్నారు. ప్రధాన ఆలయంలో లీకేజీలు, ఇతర సమస్యలపై ఏబీఎన్ – ఆంధ్రజ్యోతి వరుస కథనాలు ప్రసారం చేసింది. వెంటనే స్పందించిన అధికారులు ఆలయంలో మరమత్తులు ప్రారంభించారు. మాస్టర్ ప్లాన్ సిద్ధంగా ఉందని, టెండర్ల ప్రక్రియ కాగానే పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని చైర్మన్ వెల్లడించారు.

## హైదరాబాద్‌లో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

హైదరాబాద్, అక్టోబర్ 15: నగరంలోని ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల నాగోల్ శ్రీ చైతన్య హాస్టల్లో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. హాస్టల్లో ఉండటం, చదువు ఇష్టం లేకపోవడంతో విద్యార్థిని బ్లేడ్‌తో చేతు, గొంతు భాగంలో కోసుకుంది. స్వల్ప గాయాలు కావడంతో వెంటనే విద్యార్థినిని హాస్టల్ సిబ్బంది ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్ తరలించారు. విద్యార్థినికి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు.

## టీ20 వరల్డ్ కప్.. వామప్ మ్యాచ్‌లతో బిజీగా ఉన్న టీమిండియా

టీ20 వరల్డ్ కప్ కోసం ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లింది టీమిండియా. దీనికి ముందు పెర్త్‌లో రెండు ప్రాక్టీస్ మ్యాచులు ఆడిన జట్టు ఒక దానిలో నెగ్గి, రెండో దానిలో ఓడిపోయింది. ఈ రెండు మ్యాచుల్లో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఆడలేదు. అయితే.. రెండో మ్యాచులో కోహ్లీతోపాటు సూర్యకుమార్ కూడా ఆడకపోవడం జట్టు విజయావకాశాలను దెబ్బతీసిదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

ఇక.. ఈ ప్రాక్టీస్ మ్యాచుల్లో కొన్ని పాఠాలు నేర్చుకున్న టీమిండియా.. ప్రపంచకప్ ప్రారంభానికి ముందు చివరగా మరో రెండు వామప్ మ్యాచులు ఆడేందుకు రెడీ అయ్యింది. వీటిలో జట్టు వ్యూహాలకు తుదిమెరుగులు దిద్దుకునే చాన్సెస్? ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే శనివారం భారత జట్టు బ్రిస్బేన్ చేరుకుంది. టీమిండియా క్రికెటర్లు బ్రిస్బేన్ చేరుకున్న వీడియోను బీసీసీఐ తన ట్విట్టర్ అకౌంట్‌లో షేర్ చేసింది. ఈ వీడియోలో భారత ఆటగాళ్లు అభిమానులకు అభివాదం చేస్తూ, ఆటోగ్రాఫ్‌లు ఇస్తూ కనిపించారు. ఇక్కడి గబ్బా మైదానంలో తొలుత ఆస్ట్రేలియాతో, అనంతరం న్యూజిల్యాండ్‌తో భారత జట్టు వామప్ మ్యాచులు ఆడనుంది. అనంతరం వచ్చే ఆదివారం పాకిస్తాన్‌తో తన తొలి మ్యాచ్ ఆడుతుంది.

## ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్‌తో సత్ఫలితాలు : రంగనాథ్

హైదరాబాద్, అక్టోబర్ 15: హైదరాబాద్‌లో రెండు వారాలుగా నిర్వహించిన ట్రాఫిక్ స్పెషల్ డ్రైవ్ మంచి ఫలితాలనిచ్చిందని జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ రంగనాథ్ తెలిపారు. స్టాప్‌లైన్, ఫ్రీ లెఫ్ట్‌ల ఉల్లంఘనకు వ్యతిరేకంగా కొనసాగించిన ఈ డ్రైవ్ వాహన దారుల్లో అవగాహనను పెంచిందని చెప్పారు. ట్రాఫిక్ రూల్స్‌ను పాటించని వారికి చలాన్లు విధించకుండా, తమ సిబ్బంది ఎడ్యుకేట్ చేయడంతో వాహనదారుల్లో మార్పు వచ్చిందన్నారు.

# తొలిసారి తల్లి చనుపాలలో మైక్రోప్లాస్టిక్స్ గుర్తింపు

## (పరిశోధనా గ్రంథం 'జర్నల్ పాలిమర్' తాజా సంచికలో ప్రచురిత వ్యాసం ఆధారంగా)

నవజాత శిశువుకు తల్లి చనుపాలే స్వచ్ఛమైన, రుచికరమైన అమృతాహారమని మనకు తెలుసు. కాలుష్యం, రసాయనాల పట్ల పిల్లల్ని జాగ్రత్తగా చూసుకోవాలి. అలాంటి స్వచ్ఛమైన తల్లి చనుపాలలో ప్రమాదకర మైక్రోప్లాస్టిక్స్ (5 మిల్లీమీటర్ల కన్న తక్కువ పరిమాణం) అవశేషాలు నిర్ధారణ అయ్యాయని తొలిసారిగా తాజా 'జర్నల్ పాలిమర్' పరిశోధనా గ్రంథంలో అచ్చయిన వ్యాసం వెల్లడించింది. ఈ ప్లాస్టిక్ అవశేషాల దుష్ప్రభావం శిశువులు, తల్లులపై ఏమేరకు ఉండవచ్చనే పూర్తి వివరాలను విశ్లేషించాల్సి ఉన్నప్పటికీ దీని ప్రభావం లేలేత శరీరాలపై పడడం తప్పదని వ్యాసకర్తలు తెలియజేస్తున్నారు. గర్భవతిగా, శిశు జననానంతరం తల్లిలో కలుషిత మైక్రోప్లాస్టిక్ పరిమాణాన్ని తగ్గించడానికి మార్గాలను నిర్ధారించాల్సి ఉంది. తల్లి పాలు చేసే మేలుతో పోల్చితే కలుషిత మైక్రోప్లాస్టిక్స్ దుష్ప్రభావం తక్కువగానే ఉండవచ్చని, అయినప్పటికీ తగు జాగ్రత్తలు తీసుకోవాలని అభిప్రాయపడుతున్నారు.

పరిశోధనా ఫలితాలు:

రోమ్ నగరంలో 34 మంది తల్లుల చనుబాలను సేకరించి విశ్లేషించిన శాస్త్రవేత్తల బృందం 26 మంది తల్లుల చనుపాలలో (ప్రసవించిన మొదటి వారంలో), అనగా 76 శాతం మాతృమూర్తుల చనుపాలలో మైక్రోప్లాస్టిక్స్ కనుగొన్నారు. తల్లులు తీసుకునే ఆహారం, తాగే శీతల పానీయాలు, పండ్ల రసాల్లోనే కాకుండా వ్యక్తిగత పరిశుభ్రత, పర్యావరణ కాలుష్యం కారణంగా మైక్రోప్లాస్టిక్స్ శరీరంలోకి చేరవచ్చుని అంచనా వేస్తున్నారు. గతంలో మానవ గర్భస్థ మావి (హ్యూమన్ ప్లాసెంటా), మానవ రక్తం, ఆవు పాలలో కూడా మైక్రోప్లాస్టిక్స్ 80 శాతం వరకు ఉన్నాయని కనుగొన్నారు. పిల్లలకు పాలు తాగించే ప్లాస్టిక్ బాటిల్స్ ద్వారా పిల్లల్లో కూడా మైక్రోప్లాస్టిక్స్ చేరవచ్చని తెలుస్తున్నది. పాలిథీన్, పాలీప్రొపిలీన్, పివిసి ప్లాస్టిక్స్ ద్వారా ఉద్భవించే మైక్రోప్లాస్టిక్స్ అవశేషాలు మానవ శరీరంలోకి ప్యాకేజ్ రూపంలో చేరవచ్చని తెలుస్తున్నది. చనుపాలలో 2 మైక్రోన్స్ పరిమాణం కన్న ఎక్కువ పరిమాణం ఉన్న మైక్రోప్లాస్టిక్స్‌ను మాత్రమే పరిశోధనలోకి తీసుకున్నారని (తక్కువగా ఉన్న మైక్రోప్లాస్టిక్ అవశేషాలను విశ్లేషించడం జరుగలేదని) గమనించాలి.

తీసుకోవలసిన జాగ్రత్తలు:

మైక్రోప్లాస్టిక్స్ ప్రభావాన్ని పూర్తిగా విశ్లేషించనప్పటికీ తల్లులు తాము తీసుకునే ప్లాస్టిక్ ప్యాకెట్ ఫుడ్స్, డ్రింక్స్, కాస్మొటిక్స్ పట్ల మాత్రమే కాకుండా ధరించే సింథటిక్ వస్త్రాల ద్వారా కూడా కలుషిత మైక్రోప్లాస్టిక్స్ శరీరంలోకి చేరే ప్రమాదం ఉండవచ్చని హెచ్చరిస్తున్నారు. తల్లి చనుపాలను పిల్లలకు ఇవ్వడం అత్యవసరమని, ప్లాస్టిక్ ప్యాకెట్లలోని ఆహార పదార్థాలు, పానీయాలపట్ల తల్లులు, కుటుంబ సభ్యులు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ప్రపంచ మానవాళితో పాటు ప్రభుత్వాలు, రాజకీయ నాయకులు, విద్యాధికులు, నిపుణులు మైక్రోప్లాస్టిక్స్/కాలుష్యం పట్ల సామాన్య జనానికి, గర్భవతులకు, తల్లులకు అవగాహన కల్పించవలసి ఉంటుంది. నేడు ప్లాస్టిక్స్ సర్వవ్యాప్తం అయ్యింది. అతి సున్నితమైన నవజాత శిశువుల శరీరంపై మైక్రోప్లాస్టిక్స్ ప్రభావం ప్రమాదకరంగా మారవచ్చని గమనించాలి. శిశువు తాగే బాటిల్ పాల రూపంలో కొన్ని మిలియన్ల మైక్రోప్లాస్టిక్ కణాలు వారి శరీరంలోకి చేరుతున్నట్లు తెలుస్తున్నది. నానో-పరిమాణ ప్లాస్టిక్స్ శరీరంలో ఉన్నట్లయితే ప్రమాదం అధికంగా ఉండవచ్చని తెలుస్తున్నది.

ప్లాస్టిక్ ప్యాకెట్లలో ఆహారం హానికరం:

నీరు, శీతల పానీయాలు, పాల ప్యాకెట్లు, ఆహార పదార్థాలు, వంట నూనెలు, ప్లాస్టిక్ బాటిల్స్, పండ్ల రసాలు, ఔషధాలు లాంటి అనేక పదార్థాలు ప్లాస్టిక్ ప్యాకెట్ల/బాటిల్స్ రూపంలో మన ఇంట్లోకి చేరుతున్నాయి. ప్రతి ఒక్కరు ఏడాదిలో 50,000 ప్లాస్టిక్ కణాలను (పార్టికిల్స్) పలు రూపాల్లో తింటున్నారని తేలింది. అధిక జనాభాతో పాటు పేదరికం, అపరిశుభ్రత, కలుషిత ఆహారం ఎక్కువగా ఉన్న భారత్ లాంటి దేశాల్లో మైక్రోప్లాస్టిక్స్ ప్రభావం అనేక రెట్లు ఉండవచ్చని గమనించాలి. సముద్ర జలాల నుండి పీల్చే గాలి, తాగే నీరు, తినే ఆహారం, వినియోగించే వస్తువుల వరకు ప్రతి చోట మైక్రో ప్లాస్టిక్ భూతం ఆవహించి ఉంది. ఇలాంటి ప్రమాదకర మైక్రోప్లాస్టిక్స్ పట్ల ప్రపంచ మానవాళి జాగరూకతతో ఉండాలని కోరుకుందాం, మన వంతు కర్తవ్యాన్ని నిర్వహిద్దాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# ఐఐటీ పాట్నాతో అవగాహనా ఒప్పందంపై సంతకాలు చేసిన ఎన్ హెచ్ ఐ డిసిఎల్

న్యూఢిల్లీ, అక్టోబర్ 15:కేంద్ర రోడ్డు రవాణా ఘ హైవేల మంత్రిత్వ శాఖ పరిధిలోని సిపిఎస్ఇ అయిన జాతీయ రహదారులు ఘ మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్ హెచ్ ఐడిసిఎల్), రూర్కీకి చెందిన సిఎస్ఐ?ర్ - సిఆర్ఆర్ఐ, ఐఐటి కాన్పూర్, ఎన్ ఎస్ డిసితో ప్రస్తుత సంవత్సరం 2022-23లో అవగాహనా పత్రాలపై సంతకాలు చేసింది. అంతకుముందు, జాతీయ రహదారుల ఇంజనీరింగ్ లో నవీన, వినూత్న ?లోచనలు, సాంకేతికతలకు సంబంధించిన జానాన్ని పంచుకోవడం కోసం, ఈశాన్య ప్రాంతం, కేంద్ర పాలిత ప్రాంతాలైన లడాఖ్, జమ్ము కాశ్మీర్, అండమాన్ ఘ నికోబార్ లలో అత్యంత కఠినమైన భౌగోళిక ప్రాంతాలు, హైవేలు, సొరంగాలు, ఇతర మౌలిక సదుపాయాల నిర్మాణం కోసం అవిశ్రాంతంగా పని చేస్తున్న కీలక ఇంజినీరింగ్ వృత్తినైపుణ్యం కలిగిన ఎన్ హెచ్ఐడిసిఎల్ నైపుణ్యాలు, సామర్థ్యాన్ని తాజా పరచడం కోసం ఐఐటి బాంబే ఘ ఐఐటి గువాహతితో అవగాహనా ?ప్పందాలపై సంతకాలు చేసుకుంది.

అవగాహన పత్రాలపై సంతకాలు ఛేసుకునేందుకు ఇతర ఐఐటిలు, ఎన్ఐటిలతో ఎన్ హెచ్ఐడిసిఎల్ చర్చలు ప్రారంభించింది. ఈ ప్రక్రియ ఎన్ హెచ్ ఐడిసిఎల్ కు వినూత్న సాంకేతికతలను పరిచయం చేయడంలో తోడ్పడడమే కాక సవాలుగా ఉన్న కొండలు, సరిహద్దు ప్రాంతాలలో రహదారుల నిర్మాణ సమస్యలకు ఆచరణాత్మక పరిష్కారాన్ని కనుగొనేందుకు సహాయపడుతుంది. తాజాగా ఐఐటి, పాట్నాతో 11 అక్టోబర్ 2022న అవగాహనా ఒప్పందంపై సంతకం చేసింది. ఈ ఒప్పందంపై ఐఐటి పాట్నా డైరెక్టర్ అయిన డాక్టర్ (ప్రొఫెసర్) టిఎన్ సింగ్, ఎన్ హెచ్ఐడిసిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ హెచ్. చంచల్ కుమార్ సంతకాలు చేశారు.

# గుజరాత్ పునరుత్థాన శక్తిని స్మృతివనం వివరిస్తుంది: ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, అక్టోబర్ 15: రాష్ట్రంలో 2001నాటి భూకంపం ఫలితంగా భుజ్‌లో ప్రాణాలు కోల్పోయినవారికి నివాళి అర్పించేందుకు ప్రజలు స్మృతివనాన్ని సందర్శించడంపై ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు.

ఈ మేరకు గుజరాత్ సమాచార శాఖ ట్వీట్‌పై స్పందిస్తూ పంపిన సందేశంలో "ఈ దృశ్యం నాకెంతో ఆనందం కలిగిస్తోంది. ఈ స్మృతివనం 2001నాటి భూకంపంలో మనం ఎంతోమందిని కోల్పోయిన విషాద ఉదంతానికి నివాళి. ఇది గుజరాత్ పునరుత్థాన శక్తిని విశదీకరిస్తుంది. ఇక రాబోయే నెలలు కచ్‌ని సందర్శించడానికి మంచి తరుణం. అక్కడ రాన్ ఉత్సవం జరుగుతుంది. దీనికిప్పుడు భుజ్ స్మృతివనం జత కలిసింది" అని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

# తూర్పు గోదావరి జిల్లా చాగల్లు వద్ద ఉద్రిక్తత..

అమరావతి: అక్టోబర్ 15:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పుగోదావరి జిల్లా చాగల్లు వద్ద టెన్షన్ వాతావరణం నెలకొంది. అమరావతి రైతులు చేపట్టిన పాదయాత్ర చాగల్లు చేరుకోగా.. అక్కడ వైసీపీ శ్రేణులు నిరసన తెలిపాయి. ఈ నేపథ్యంలో డప్పు వాయిస్తూ మాజీ ఎమ్మెల్యే రామారావు నిరసన వ్యక్తం చేశారు. అయితే పాదయాత్రకు వస్తున్న మద్దతును చూసి ప్రభుత్వం భయపడుతోందని రైతులు విమర్శించారు. కోర్టు అనుమతితోనే పాదయాత్ర చేస్తున్నామని తెలిపారు. కావాలనే రాజమండ్రి రోడ్డు కం రైల్వే బ్రిడ్జిని మూసివేసారని రైతులు ఆరోపించారు. కలెక్టర్ కు లెటర్ పెట్టినప్పటికీ స్పందించలేదని రైతులు మండిపడ్డారు.




# ప్రపంచ ఇంధన సమస్యను భారత ప్రభుత్వం చాలా బాగా అధిగమించింది : కేంద్ర మంత్రి హర్దీప్ ఎస్. పూరి

న్యూఢిల్లీ, అక్టోబర్ 15:పెరుగుతున్న అంతర్జాతీయ ముడి చమురు మరియు గ్యాస్ ధరల నుండి అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థను తప్పించడం ద్వారా భారత ప్రభుత్వం ప్రపంచ ఇంధన సవాళ్లను బాగా అధిగమించింది. ప్రస్తుతం, మన దేశంలో ప్రతిరోజూ ఐదు మిలియన్ బ్యారెళ్ల పెట్రోలియం వినియోగమవుతోంది , అది కూడా మూడు శాతం పెరుగుతోంది, ఇది ప్రపంచ సగటు కంటే దాదాపు ఒక శాతం ఎక్కువ. శుక్రవారం ఇక్కడ సీతాపురలోని జేఈసీసీలో ప్రారంభమైన మూడు రోజుల దక్షిణాసియా భూగర్భ శాస్త్ర మహాసభ జియో ఇండియా 2022లో కేంద్ర పెట్రోలియం మరియు పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి హర్దీప్ ఎస్. పూరి ఈ విషయాన్ని మీడియాతో పంచుకున్నారు.

ప్రముఖ జియాలజిస్ట్ శ్యామ్ వ్యాస్ రావు, మాజీ డైరెక్టర్ (అన్వేషణ), ఓ ఎన్ జి సి కి కూడా మంత్రి ప్రారంభసభ లో జీవన సాఫల్య పురస్కారాన్ని అందజేశారు.

ప్రారంభ సభ లో మంత్రి మాట్లాడుతూ, షెడ్యూల్ కంటే 5 నెలల ముందుగానే పెట్రోలులో ఇథనాల్-మిశ్రమ శాతం 2013లో 0.67 శాతం నుండి మే 2022 నాటికి 10 శాతానికి పెరిగిందని, ఇది పర్యావరణానికి మేలు చేసే ఉద్గారాలను 2.7 మిలియన్ టన్నుల కర్బన ఉద్గారాలను (అూ2) తగ్గిస్తుంది. ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ (ఎఇం) అంచనాల ప్రకారం, రాబోయే రెండు దశాబ్దాల్లో ప్రపంచ ఇంధన వినియోగంలో భారతదేశం నాలుగింట ఒక వంతు (25%) వాటా కలిగి ఉంటుంది. 2050 నాటికి సహజ వాయువు డిమాండ్ ఐదు రెట్లు పెరుగుతుందని అంచనా వేయగా, భారతదేశ ఇంధన డిమాండ్ రెట్టింపు అవుతుందని బీ పీ అంచనా వేసింది.

పెట్రోలియం కార్యదర్శి పంకజ్ జైన్ మాట్లాడుతూ, పెరుగుతున్న డిమాండ్ మరియు ఇంధన వనరుల కొరత నేపథ్యంలో భూగర్భ శాస్త్ర నిపుణులు తమ సహకారాన్ని పెంచుకోవడానికి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. సుస్థిరమైన అభివృద్ధి కోసం చమురు మరియు గ్యాస్ ఉత్పత్తిని పెంపొందించడానికి లోతైన, అతి-లోతైన మరియు సముద్రతీరానికి తగిన పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆయన భూగర్భ శాస్త్ర సాంకేతిక నిపుణులలో సోదరభావాన్ని కోరారు.

అంతకుముందు, ప్రముఖులు మరియు ప్రతినిధులను స్వాగతిస్తూ, ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ాఔఉఅ) మరియు ఏ పి జీ యొక్క చీఫ్ ప్యాట్రన్ రాజేష్ కుమార్ శ్రీవాస్తవ మాట్లాడుతూ, "అసోసియేషన్ ఆఫ్ పెట్రోలియం జియాలజిస్ట్స్ (ంఖఉ) ఆధ్వర్యంలో భారతదేశం జియో ఇండియా గత 14 సంవత్సరాలలో ఒక ప్రధాన నాయకుడిగా ఉంది. ద్వైవార్షిక దక్షిణాసియా భూగర్భ శాస్త్ర మహాసభ మరియు ఎగ్జిబిషన్ పరిమాణం మరియు అంతర్జాతీయ భాగస్వామ్యం పరంగా అభివృద్ధి చెందింది. చమురు మరియు గ్యాస్ రంగంలో ఆటోమేషన్ టెక్నాలజీ ప్రపంచ మార్కెట్ విలువ దాదాపు రెట్టింపు మరియు 2030 నాటికి సుమారుగా ౨42 బిలియన్లకు చేరుతుందని అంచనా వేయబడింది. చమురు మరియు గ్యాస్ రంగం డిజిటల్ పరివర్తనను సద్వినియోగం చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.

# భరతమాత గర్వించదగ్గ గొప్ప శాస్త్రవేత్త అబ్దుల్ కలాం..



మహబూబాబాద్, అక్టోబర్ 15 (నేటినిజం ప్రతినిధి): భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం 91వ జయంతి వేడుకలు తొర్రూరు మండల కేంద్రములో ఘనంగా నిర్వహించడం జరిగింది. బీజేపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో స్థానిక జయశంకర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య మాట్లాడుతూ అబ్దుల్ కలాం జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం అని తెలిపారు. భరతమాత గర్వించదగ్గ గొప్ప శాస్త్రవేత్త అబ్దుల్ కలాం అని కొనియాడారు. భారత శాస్త్ర సాంకేతిక రంగాల్లో కలాం సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. క్షిపణి రంగంలో భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని తెలిపారు. ప్రపంచ ఖ్యాతి గాంచిన నాసా శాస్త్రవేత్తలు నివ్వెరపోయేలా భారత క్షిపణి రంగాన్ని అభివృద్ధి చేసిన అబ్దుల్ కలాం భారత రక్షణ శాఖకు ఎన్నో రకాల క్షిపణులను అందించి మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా ప్రఖ్యాతి పొందారు అని తెలిపారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి ప్రోత్సాహంతో పోఖ్రాన్ లో అణు పరీక్షలు నిర్వహించి భారతీయ శాస్త్రవేత్తల సత్తాను ప్రపంచానికి చాటి చెప్పారు అని, కలాం స్ఫూర్తి తో నేడు అనేక మంది యువకులు క్షిపణి రంగంలో సేవలు అందిస్తున్నారు అని తెలిపారు. కలాం కలలను నిజం చేయాలని వారి ఆశయ సాధనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ దేశ వ్యాప్తంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను యువ శాస్త్రవేత్తలుగా తయారు చేయడం కోసం ఉన్నత పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ఏర్పాటు చేయడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రోత్సాహం అందిస్తున్నారని తెలిపారు. సాధారణ పేద కుటుంబానికి చెందిన కలాం పేపర్ బాయ్ నుండి దేశ అత్యున్నత స్థాయి ప్రెసిడెంట్ స్థాయికి ఎదిగారు అని వారి జీవితం అందరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులు పరుపాటి రాంమోహన్ రెడ్డి,పూసాల శ్రీమాన్,జలగం వెంకన్న, మంగళపల్లి యాకయ్య, పైండ్ల రాజేష్, రాయపురం రాజకుమార్, జలగం రవి,కాగు నవీన్,గట్ల భరత్,వినయ్ శర్మ, నూకల నవీన్,గంధం రాజు,కె.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కనీస మద్దతు ధరల గోడ పత్రికను విడుదల చేసిన అదనపు కలెక్టర్ వీరారెడ్డి

సంగారెడ్డి, అక్టోబర్ 15(నేటి నిజం ప్రతినిధి): రైతులు పండించిన పంటలు నాణ్యత ప్రమాణాలు పాటించి గిట్టుబాటు ధర పొందేలా అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ఆయన చాంబర్లో ప్రభుత్వం వానాకాలం (2022-23 ) పంటలకు నిర్ణయించిన కనీస మద్దతు ధరలకు సంబంధించిన గోడ పత్రికను విడుదల చేశారు. వరి ' ఏ' గ్రేడ్ రకం క్వింటాల్ కు కనీస మద్దతు ధర రూ.2060/-, సాధారణ రకం రూ . 2040/- నిర్ణయించిందన్నారు. పొడవు పింజ పత్తి రకంనకు రూ.6,380/-, పింజ రకం రూ.6080/- చొప్పున కనీస మద్దతు ధర నిర్ణయించినట్లు తెలిపారు. మొక్కజొన్న, కందులు, పెసలు వేరుశనగ, మినుములు, పొద్దు తిరుగుడు, సోయాబీన్ ,నువ్వులు, జొన్నలు, సజ్జలు ,రాగులు తదితర పంటల కు ప్రభుత్వం కనీస మద్దతు ధర నిర్ణయించిందన్నారు. అట్టి పోస్టర్లను వరి కొనుగోలు కేంద్రాల వద్ద,జిన్నింగ్ మిల్లుల వద్ద ,గ్రామ పంచాయతీ లలోని ప్రధాన కూడళ్ళలో ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలోని ఆయా పంటలు పండించిన రైతులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా శుభ్రపరిచి, ఎండబెట్టి మార్కెట్ యార్లకు, కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. అందుకు



వ్యవసాయ అధికారులు చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి మొహమ్మద్ రియాద్ డి సి ఓ ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి నరసింహారావు,మార్క్ ఫెడ్ అధికారిని శ్రీదేవి , సివిల్ సప్లై డి ఎం సుగుణ బాయ్, డి ఎస్. ఓ. వనజాత, తదితర అధికారులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన



ఖమ్మం, అక్టోబర్ 15 (నేటినిజం ప్రతినిధి): తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంఛార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా కూసుమంచి, ఖమ్మం రూరల్, ఖమ్మం, వైరా మండలాలను సందర్శిస్తారన్నారు. ఆయా మండలాల్లోని గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన పలువురు వ్యక్తుల కుటుంబాలను పరామర్శించడంతో పాటు వివిధ ప్రమాదాల్లో గాయపడిన వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ఓదారుస్తారని వెల్లడించారు. అదేవిధంగా పలు శుభ కార్యక్రమాలకు హాజరవుతారని తెలిపారు. కావున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలని దయాకర్ రెడ్డి కోరారు.

# ఏపీకి మూడు రాజధానులు అవసరం లేదు - కేంద్ర మంత్రి మురళీధరన్

న్యూఢిల్లీ, అక్టోబర్ 15:ఏపీకి మూడు రాజధానులు అవసరం లేదని చెప్పారు కేంద్ర మంత్రి మురళీధరన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకు బీజేపీ ఎప్పటికీ మద్దతివ్వదని తేల్చి చెప్పారు. శనివారం మీడియాతో ఆయన మాట్లాడుతూ?వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానులు మంత్రం జపిస్తున్నా.. ఇప్పటి వరకు ప్రజల నుంచి ఎలాంటి మద్దతు లభించలేదు కదా.. అని ఆయన ఎదురు ప్రశ్నించారు. అంతేకాదు.. మూడు వల్ల వచ్చే ప్రయోజనాలు కూడా ఉండవని తేల్చి చెప్పారు. వైసీపీకి విశాఖపై ఏమీ ప్రేమ లేదన్నకేంద్ర మంత్రి.. విశాఖను దోచుకోవడానికే వైసీపీ పన్నాగం వేసిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. విశాఖలో భూముల ధరలకు భారీ డిమాండ్ ఉండడంతోనే వైసీపీ అధినేతకు ఆ పార్టీ నాయకులకు ఈ ప్రాంతపై కన్ను పడిందన్నారు. విశాఖ అభివృద్ధి చెందే ఉందని?కొత్తగా అభివృద్ధి చేయాల్సిన అవసరం లేదని తెలిపారు.

అమరావతిలో రాజధాని నిర్మాణానికి ప్రధానమంత్రి మోడీ నాంది పలికారన్నారు. రాష్ట్ర అభివృద్ధికి బీజేపీ రూ.7500 కోట్లు కేటాయించిందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో బలోపేతానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశానికి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. కుటుంబ పాలన నాయకత్వంతో ఏపీలో టీడీపీ వైసీపీ దోచుకుతింటున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు కూడా స్టిక్కర్లను మార్చి ఏపీ పథకాలుగా వైసీపీ నాయకులు చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఏపీలో ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా బీజేపీ రాజిలేని పోరాటం చేస్తుందని మురళీధరన్ స్పష్టం చేశారు. రాజధాని రైతులుచేస్తున్న పాదయాత్రపై స్పందిస్తూ.. సుదీర్ఘ కాలంగా వారు చేస్తున్న పాదయాత్రపై ముఖ్యమంత్రి జగన్ స్పందించి ఉంటే బాగుండేదని తెలిపారు.

# 175 స్థానాల్లో వైసీపీని గెలిపించాలి.. మంత్రి రోజా



అమరావతి: అక్టోబర్ 15:రాష్ట్రంలోని 175 స్థానాల్లో వైసీపీని గెలిపించాలని ఏపీ మంత్రి ఆర్కే రోజా అన్నారు. విశాఖ గర్జన సభలో మంత్రి మాట్లాడుతూ? 14ఏళ్లుగా సీఎంగా ఉండి.. ఉత్తరాంధ్ర వలసలను ఎందుకు ఆపలేకపోయారని ప్రశ్నించారు. మూడు రాజధానులతో మూడు ప్రాంతాలు డెవలప్ మెంట్ అవుతాయన్నారు. మూడు రాజధానులకు ప్రజల మద్దతు ఉందన్నారు. పాదయాత్ర పేరుతో ఇక్కడికి వచ్చి ఏం సంకేతం ఇస్తారని అన్నారు. తమ ప్రాంతం డెవలప్ మెంట్ కావాలని ఉత్తరాంధ్ర ప్రజలు కోరుకుంటున్నారన్నారు. చంద్రబాబు ఉత్తరాంధ్ర ప్రజలను మోసం చేస్తున్నారన్నారు.

# విజయవంతంగా విశాఖ గర్జన



అమరావతి: అక్టోబర్ 15:వైసీపీ చేపట్టిన విశాఖ గర్జన విజయవంతంగా కొనసాగింది. షెడ్యూల్ ప్రకారం ఉదయం 9 గంటలకు ప్రారంభం కావాల్సిన విశాఖ గర్జన ర్యాలీ వర్షాల కారణంగా దాదాపు గంటన్నర సేపు ఆలస్యంగా మొదలైంది. అయినా భారీ ఎత్తున తరలివచ్చిన ప్రజలతో ర్యాలీ సందడిగా మారింది. అధికార వైసీపీ దీన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో నేతలంతా భారీగా హాజరయ్యారు. నగరంలో ర్యాలీ సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు కూడా విధించారు. ర్యాలీ సాగే అంబేద్కర్ విగ్రహం-వైఎస్సార్ విగ్రహం రూట్ లో ఇతర వాహనాల్ని అనుమతించడం లేదు.

విశాఖలో వైసీపీ గర్జన నేపథ్యంలో ర్యాలీ పొడవునా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. డప్పు కళాకారులు, నృత్యాలతో ర్యాలీ సందడిగా సాగుతోంది. విశాఖ గర్జన కోసం వైసీపీ భారీ ఎత్తున జన సమీకరణ చేపట్టింది. ఉత్తరాంధ్రతో పాటు రాయలసీమ జిల్లాల నుంచి మంత్రుల్ని, నేతల్ని, కార్యకర్తల్ని భారీగా తరలించింది. దీంతో వైసీపీ నేతలు భారీగా తరలివచ్చారు.


సాధన సాహితీ స్రవంతి
హైదరాబాద్
'పద్యభాషి' - 'పద్యమౌళి'
డా॥ రాధశ్రీ సాహిత్య స్వర్ణోత్సవం
సందర్భంగా



రాధశ్రీ "రోచిస్సులు" కావ్యావిష్కరణ
మరియు
రసవాహిని రాధశ్రీ వెబ్‌సైట్ ప్రారంభం
తేది : 16-10-2022 ఆదివారం ఉ॥ 9-00 గం॥నుండి
వేదిక : భారత్ వికాస్ పరిషత్, సత్సంగ్ హాలు, నాగార్జున మోడల్ స్కూల్ ప్రక్కన, రామాలయం దగ్గర, కూకట్‌పల్లి, హైదరాబాద్.
పద్యాభిమానులకు, రాధశ్రీ మిత్రులకు ఇదే మా ఆహ్వానం
శంభుని కుమార్ - ప్రధాన కార్యదర్శి
సాధన నరసింహాచార్య - వ్యవస్థాపక అధ్యక్షులు

ఉదయం గం॥ 9-30 ని॥లకు
రాధశ్రీ సాహిత్య సమాలోచన సదస్సు

| | | |
|---|---|---|
| సంచాలకులు | : | డా॥ టి. గౌరీశంకర్ గారు<br>విశ్రాంత రిజిస్ట్రార్, తెలుగు విశ్వవిద్యాలయం |
| రాధశ్రీ పద్య వైచిత్రి | : | డా॥ వెనిగళ్ళ రాంబాబు గారు |
| రాధశ్రీ వచన కవితలు | : | డా॥ బి. జయరాములు గారు |
| రాధశ్రీ పీఠికలు | : | శ్రీ శంభుని కుమార్ గారు |
| రాధశ్రీ సాహిత్య వ్యక్తిత్వం | : | శ్రీ కందూర్ చంద్ర ప్రకాష్ గుప్త గారు |
| రాధశ్రీ శతకాలు | : | అవధాని శ్రీ ముద్దు రాజయ్య గారు |

రాధశ్రీ సాహితీ జైత్రయాత్ర
- 2000+ విశిష్ట వ్యక్తులను ఒక్కొక్క పద్యంలో పరిచయం చేయడం
- 20+ సంప్రదాయ ప్రబంధాలను ఒక్కొక్క పద్యంలో పరిచయం చేయడం
- 16,000+ పుటల సాహిత్య ప్రచురణ
- పలకరిస్తే పద్యం 40 వారాలపాటు లైవ్ షో నిర్వహించడం
- సినీ గాయకుడు రామకృష్ణ పాట కచ్చేరికి వ్యాఖ్యాతగా వ్యవహరించడం
- శ్రీరామ నవమి సందర్భంగా జరిగే సీతారామ కళ్యాణ మహోత్సవ వ్యాఖ్యానం చేయడం
- నాటక పోటీలలో న్యాయ నిర్ణయం చేయడం
- విద్యా సంస్థలు ముఖ్య అతిథిగా, వక్తగా భాషించడం నాలుగు మెట్రో నగరాలలో (ముంబై, చెన్నై, కలకత్తా, ఢిల్లీ) సన్మానాలు పొందడం
- ఖరగ్‌పూర్, టిటాగడ్, బళ్లారి, బెంగుళూరు, అహమ్మదాబాద్... వంటి ఆంధ్రేతర ప్రాంతాల్లో ధారణా ప్రదర్శన ఇచ్చి, సన్మానాలు పొందడం
- 1971 నుండి సాహిత్య, సాంస్కృతిక రంగాలలో సేవ

మధ్యాహ్నం 11-00 గంటలకు
సాహిత్య స్వర్ణోత్సవ అభినందన మరియు
రాధశ్రీ "రోచిస్సులు" కావ్యావిష్కరణ

| | | |
|---|---|---|
| ముఖ్య అతిథి | : | ఆచార్య ఎల్లూరి శివారెడ్డి గారు<br>విశ్రాంత ఉపకులపతి,తెలుగు విశ్వవిద్యాలయం |
| సభాధ్యక్షులు | : | శ్రీ ఓలేటి పార్వతీశం గారు<br>సి.ఇ.ఓ., జయజయశంకర ఛానల్ |
| విశిష్ట అతిథి | : | శ్రీ బైస దేవదాస్ గారు<br>సంపాదకులు, నేటినిజం |
| సభ ప్రారంభం | : | శ్రీ సి.హెచ్. హనుమంతరావు గారు<br>ఛైర్మన్, వివేకానంద సేవాసమితి |
| సత్కారం | : | శ్రీ అశ్విని సుబ్బారావుగారు<br>'అశ్విని' సంస్థల అధినేత |
| కావ్య సమీక్ష | : | శ్రీ మావుడూరు సూర్యనారాయణమూర్తి గారు |
| వెబ్‌సైట్ ప్రారంభం | : | డా॥ బొలుగద్దె అనిల్ కుమార్ గారు |

మధ్యాహ్నం గం॥ 1-00 ని॥లకు భోజనం

మధ్యాహ్నం గం॥ 1-30 ని॥లకు
కవి సమ్మేళనం
సంచాలకులు : మరుమాముల దత్తాత్రేయ శర్మ గారు

| | |
|---|---|
| శ్రీమతి రావూరి వనజ | డా॥ చీదెళ్ళ సీతాలక్ష్మి |
| శ్రీ చింతా రామకృష్ణారావు | శ్రీ శంభుని కుమార్ |
| శ్రీ కి.వి.యన్. ఆచార్య | శ్రీ అవుసుల భానుప్రకాష్ |
| శ్రీ పరిమి సత్యమూర్తి | శ్రీ విట్టు బాబు |
| సమయాన్నిబట్టి మరికొందరు | |

పద్యమే నా పరమాన్నము, పద్యమే నా పసిడి మేడ భాస్వంతంబౌ
పద్యమే నా పట్టు వలువ, పద్యమే నా మానసంబు పరికింపగన్


# ఐఐటీలు విజ్ఞానం మరియు అనుభవాల భాండాగారాలు అలాగే భవిష్యత్తుకు వారధులు- శ్రీ ధర్మేంద్ర ప్రధాన్

న్యూఢిల్లీ, అక్టోబర్ 15:కేంద్ర విద్య మరియు నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి మరియు ఇన్‌వెంటివ్ పాట్రన్-ఇన్-చీఫ్ శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ ఈరోజు తొలిసారిగా అన్ని ఐఐటీల ఆర్‌డిడి షోకేస్ ఇన్‌వెంటివ్‌ని ఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ప్రారంభించారు. అక్టోబరు 15న ముగిసే రెండు రోజుల ఈవెంట్ భారతదేశ గ్లోబల్ ఆర్‌డిడి బలాన్ని ప్రదర్శించడానికి విద్యాసంస్థలు మరియు పరిశ్రమలను ఒకే తాటిపైకి తీసుకువస్తుంది. ఇన్‌వెంటివ్ బ్రోచర్‌ను కూడా మంత్రి ఆవిష్కరించారు. అనంతరం ఎగ్జిబిషన్ బూత్‌లను సందర్శించారు.

ప్రారంభ సెషన్‌కు గౌరవ అతిథిగా భారతి ఎంటర్‌ప్రైజెస్ వ్యవస్థాపకులు మరియు ఛైర్‌పర్సన్ శ్రీ సునీల్ భారతి మిట్టల్ కూడా హాజరయ్యారు. వీరితో పాటు ఇన్‌వెంటివ్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ పవన్ గోయెంకా; ఇన్‌వెంటివ్ స్టీరింగ్ కమిటీ కో-ఛైర్మన్ డా.బి.వి.ఆర్ మోహన్ రెడ్డి, మరియు ఐఐటీ బాంబే డైరెక్టర్, ఇన్‌వెంటివ్ స్టీరింగ్ కమిటీ కన్వీనర్ డా.సుభాసిస్ చౌధురి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ ఆత్మనిర్భర్ భారత్‌ను నిర్మించాలనే ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 'జై అనుసంధాన్' మంత్రానికి సాక్ష్యంగా నిలిచే ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో భాగమైనందుకు తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఐఐటీలు ఇకపై కేవలం ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మాత్రమేకాదని నేడు అవి పరివర్తన సాధనాలుగా మారాయని మంత్రి అన్నారు. ఐఐటీలు విజ్ఞానం మరియు అనుభవా రిపోజిటరీలను అలాగే అవి భవిష్యత్తుకు వారధి అని ఆయన తెలిపారు.

సాంకేతికతతో నడిచే పరిశోధనలు మానవ సేవకు కట్టుబడి ఉన్నప్పుడు ఏమి జరుగుతుందో కోవిడ్ మహమ్మారి మనకు స్పష్టంగా చూపించిందని శ్రీ ప్రధాన్ హైలైట్ చేశారు. భారతీయ వ్యాక్సిన్‌లను తక్కువ వ్యవధిలో అభివృద్ధి చేయడం వల్ల భారతీయులకే కాకుండా ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మందికి ప్రయోజనం చేకూరిందన్నారు. మీలాంటి మేధావుల వల్లే ఇదంతా సాధ్యమైందని అన్నారాయన. ఇవి ఆత్మనిర్భర్ భారత్‌కు చిహ్నాలు అని, ఎవరూ వెనుకబడకుండా పరిశోధనలు మరియు ఆవిష్కరణలను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లేందుకు అకడమిక్ ఆర్ అండ్ డి - న్యూ ఏజ్ టెక్నాలజీ - ఇండస్ట్రీ- సొసైటీ సంబంధాన్ని మరింత ప్రోత్సహించాలని ఆయన అన్నారు.

మన ఐఐటీలు కేవలం ఇంజినీరింగ్ కాలేజీలనే కాకుండా ముందుకు సాగాలని మంత్రి అన్నారు. ప్లేస్‌మెంట్ ప్యాకేజీల ఆధారంగా ఐఐటీలను బెంచ్‌మార్కింగ్ చేయడం ఆపాలన్నారు. ఐఐటీలు మార్కెట్‌లోకి తీసుకువచ్చిన ఆవిష్కరణల సంఖ్య, మోనటైజ్ చేయబడిన ఆవిష్కరణలు మరియు సృష్టించబడిన ఉద్యోగ సృష్టికర్తల సంఖ్యపై పారామిటర్‌లు మరియు బెంచ్‌మార్క్‌లను పునర్నిర్వచించాలన్నారు. ముందు రన్నర్స్‌లో ఐటి మరియు కమ్యూనికేషన్ టెక్నాలజీతో సాంకేతికత తదుపరి దశ వృద్ధి మరియు అభివృద్ధిని నడిపిస్తుందని ఆయన అన్నారు. భారత్‌పై ప్రపంచం నేడు మరింత తీవ్రంగా పెట్టుబడులు పెడుతోంది. భారతదేశ ప్రతిభ, డిజిటల్ విధానం, మార్కెట్ పరిమాణం, అభివృద్ధి చెందుతున్న కొనుగోలు శక్తి మరియు పెరుగుతున్న ఆకాంక్షలు భారతదేశాన్ని అపూర్వమైన వేగం మరియు స్థాయిలో ముందుకు తీసుకెళ్లడానికి ఒక అద్భుతమైన మిశ్రమం. మన ఐఐటీలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు.

అమృత్‌కాల్‌లో అనుసంధన్ నేతృత్వంలోని భారత్ అట్టడుగు స్థాయిలో కూడా జరుగుతున్న ఆవిష్కరణల ద్వారా ముందుకు సాగుతుందని మరియు ఇది అందరి భాగస్వామ్యాన్ని ముఖ్యంగా గ్రామీణ రంగాన్ని కోరుతుందని శ్రీ ప్రధాన్ పేర్కొన్నారు.అటువంటి విప్లవానికి ఇన్‌వెంటివ్ నాంది అవుతుంది మరియు ప్రపంచ సమస్యలకు పరిష్కారాలను అందించే కీలక వేదికగా ఉద్భవించిందని అభిప్రాయపడ్డారు.

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ చొరవకు అనుగుణంగా భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75వ సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆర్‌డిడి ఫెయిర్ నిర్వహించబడుతోంది. ప్రభుత్వం మరియు రాయబార కార్యాలయ అధికారులు మరియు ఐఐటీ పూర్వ విద్యార్థులతో పాటు స్టార్టప్‌లతో సహా పరిశ్రమ నుండి 300 మంది ప్రతినిధులను తీసుకువచ్చింది. అంతే కాకుండా, ఈ ఈవెంట్‌లో మొత్తం 1500 మంది హాజరయ్యే అవకాశం ఉంది. వీరిలో వివిధ సంస్థల నుండి అధ్యాపకులు, విద్యార్థులు మరియు రీసెర్చ్ స్కాలర్‌లు ఉన్నారు.

డిఫెన్స్ మరియు ఏరోస్పేస్, హెల్త్‌కేర్ (పరికరాలు మరియు డిజిటల్ హెల్త్), పర్యావరణం మరియు సుస్థిరత (గాలి, నీరు, నదులు), క్లీన్ ఎనర్జీ మరియు రెన్యూవబుల్స్ (హైడ్రోజన్ మరియు ఈవీ వంటివి) వంటి విభిన్న థీమ్‌లపై 75 ప్రాజెక్ట్‌లు మరియు 6 షోకేస్ ప్రాజెక్ట్‌లు ఇందులో ఉన్నాయి. తయారీ (స్మార్ట్, అడ్వాన్స్‌డ్ మరియు ఇండస్ట్రీ 4.0తో సహా), ఏఐ/ఎంఎల్/బ్లాక్‌చెయిన్ టెక్నాలజీలు (క్వాంటం కంప్యూటింగ్ వంటివి), స్మార్ట్ సిటీలు మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (స్మార్ట్ మొబిలిటీతో సహా), కమ్యూనికేషన్ టెక్నాలజీలు (విద్య మరియు 5జీతో సహా), రోబోటిక్స్ అండ్ యాక్టర్స్, సెనేటర్లు , ఫ్లెక్సిబుల్ ఎలక్ట్రానిక్స్ మరియు నానోటెక్నాలజీ వంటి ఈ ఈవెంట్‌లో ప్రదర్శించబడుతున్నాయి. ఈ ప్రాజెక్టులు మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా, మరియు ఆత్మనిర్భర్ భారత్ దృష్టితో అనుసంధానించబడ్డాయి. సమాజంలోని అన్ని వర్గాల జీవితాలపై ప్రభావం చూపే లక్ష్యంతో కార్యక్రమం ఉంది.

రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ), ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ ఙ ఇండస్ట్రీ (ఫిక్కి) మరియు నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్ (నాస్కామ్) ప్రతినిధులు, విద్యార్థులు, గ్లోబల్ ఐఐటీ పూర్వ విద్యార్థులు, వివిధ సిఎఫ్‌టిఐల ఫ్యాకల్టీలు మరియు డిఆర్‌డిఓ, ఇస్రో,ఐసిఏఆర్ నుండి శాస్త్రవేత్తలు పాల్గొంటున్నారు.

# అంతా ఆయన ఇష్టమేనటా..?






- చెరువును తలపిస్తున్న అంగన్వాడి కేంద్రం
- కరెంట్ లేక ఇబ్బంది పడుతున్న చిన్నారులు
- పట్టించుకోని అధికారులు

ఖమ్మం, అక్టోబర్ 15 (నేటినిజం ప్రతినిధి): ఖమ్మంజిల్లా కొనిజర్ల మండలం పెద్దగోపతి గ్రామపంచాయితీలో అంగన్ వాడి కేంద్రంలో కరెంట్ లేక చిన్నారులు ఇబ్బంది పడుతున్నారు. వర్షం పడితే అంగన్ వాడి కేంద్రం చెరువును తలపిస్తుంది. అంగన్ వాడి కేంద్రానికి వచ్చిన చిన్నారులకు డెంగ్యూ, మలేరియా, వంటి వ్యాధుల బారిన పడుతున్నారు. గ్రామ పంచాయితీ పాలకవర్గానికి అధికారి కి పలుమార్లు ఈ విషయాన్ని తెలియజేసిన పట్టించుకునే నాధుడే కరువయ్యారు. గ్రామసభ లో ఈ విషయం పై పలుమార్లు చిన్నారుల తల్లిదండ్రులు మాట్లాడితే అంగన్ వాడి కేంద్రం మేము చెప్పినట్లే మా ఇష్టంగా నడపాలి. మేము చెప్పిందే వేదం. మేము ఏది చెబితే అదే, అంతా మా ఇష్టం. అని స్థానిక ఎంపీటీసీ గ్రామ సెక్రెటరీ అంటున్నారని గ్రామ ప్రజలు, చిన్నారుల తల్లిదండ్రులు వాపోతున్నారు. చిన్నారుల తల్లిదండ్రులు కరెంట్ అడిగిన పాపానికి దురుసుగా పదజాలంతో మాట్లాడి వారిని అవమానించడం వీరి నైజమా.. గ్రామప్రజలు, చిన్నారుల తల్లిదండ్రులు వీరి ఆరాచకాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నారు.

# కృష్ణమ్మ పరవళ్ళు.. నిండుకుండల్లా జలాశయాలు, ప్రకాశం బ్యారేజ్ వద్ద అప్రమత్తం

అమరావతి: అక్టోబర్ 15: కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతోంది. శ్రీశైలం, నాగార్జునసాగర, పులిచింతల, ప్రకాశం బ్యారేజ్‌లకు ఎగువ నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయం 10 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శుక్రవారం రాత్రి ఎగువ నుంచి శ్రీశైలంకు ఇన్ ఫ్లో రూపంలో 3,95,652 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా 4,52,540 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. 885 అడుగుల గరిష్ట నీటి మట్టానికి గాను 884.71 అడుగుల వరకు స్థిరంగా ఉంచి మిగతా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం గరిష్ఠ నీటి నిల్వ సామ్యర్ధమైన 215.81 టీఎంసీలకు గాను 213.92 టీఎంసీల నీటి నిల్వలున్నాయి. శ్రీశైలం దిగువన నాగార్జున సాగర్ కూడా పొంగి పొర్లుతోంది. 312 టీఎంసీల పూర్తిస్థాయి సామర్థ్యానికి గాను 311.15 టీఎంసీలను స్థిరంగా ఉంచి మిగతా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి సాగర్‌కు 4,25,400 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా అదే స్థాయిలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ నుంచి దిగువకు భారీగా విడుదల చేస్తున్న నీటి వల్ల దిగువన పులిచింతలపై వత్తిడి పెరుగుతోంది. పులిచింతలకు ఎగువ నుంచి 3,87,063 క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లో రూపంలో వచ్చి చేరుతుండగా శుక్రవారం రాత్రి దిగువకు విడుదల చేస్తున్న అవుట్ ఫ్లో 4,34,066 క్యూసెక్కులుగా నమోదయింది. 45.77 టీఎంసీల గరిష్ట నీటి సామర్థ్యానికి గాను 40.44 టీఎంసీల నీటిని స్థిరంగా ఉంచి ఎగువ నుంచి వస్తున్న నీటిని ఎప్పటికపుడు దిగువకు విడుదల చేస్తున్నారు.

కృష్ణా బేసిన్‌కు దిగువన ఉన్న ప్రకాశం బ్యారేజ్‌కు ఎగువన ఉన్న జలాశయాల నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. 3.07 టీఎంసీల గరిష్ట నీటి నిల్వ సామర్థంతో జలకళ సంతరించుకున్న ప్రకాశం బ్యారేజ్ నుంచి అదనంగా వచ్చి చేరుతున్న నీటినంతా దిగువకు విడుదల చేస్తున్నారు. బ్యారేజ్ లో 57.05 అడుగుల వరకు నీరు చేరుకోగా శుక్రవారం రాత్రికి ఎగువ నుంచి వచ్చే వరద జలాల ఇన్ ఫ్లో 2,96,561 క్యూసెక్కులుగా నమోదయింది. ఎగువ నుంచి బ్యారేజ్ కు వచ్చి చేరుతున్న నీటిని యధాతథంగా దిగువకు విడుదల చేస్తున్నారు. బ్యారేజ్ నుంచి దిగువకు నీటిని విడుదల చేస్తున్న క్రమంలో పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థతో పాటు జలవనరుల శాఖ అధికారులు కోరుతున్నారు. నదిలో స్నానాలు చేయద్దు.. పశువులను మేపేందుకు వెళ్లవద్దు.. నదిలో చేపల వేటకు రావద్దని హెచ్చరించారు. స్థానికంగా కురుస్తున్న వర్షాలకు వరద జలాలు తోడు కావటం వల్ల మరో రెండు మూడు రోజుల పాటు ప్రకాశం బ్యారేజ్‌లో ఇదే ఉధృతి కొనసాగుతుందని అధికారులు చెబుతున్నారు. మరో వైపు కృష్ణా పరవళ్ళు తొక్కుతుండటంతో రిజర్వాయర్లన్నీ నిండుకుండల్లా దర్శనమిస్తున్నాయి. కృష్ణా పరిధిలోని 108 రిజర్వాయర్లలో 869.57 టీఎంసీల గరిష్ట సామర్థ్యానికి గాను 88.4 శాతం నీటి నిల్వలు అందుబాటులోకి వచ్చాయి. ఖరీఫ్ తో పాటు రబీకి సైతం ఢోకా లేకుండా సాగునీటి వనరులు అందుబాటులోకి వచ్చాయనీ, ఇపుడున్న నిల్వలతో డిసెంబరు నుంచి మొదలయ్యే తాగునీటి కొరతను కూడా ఎదుర్కోవచ్చని అధికారులు చెబుతున్నారు.

# జాతీయ రాజకీయాల్లో బీఆర్ఎస్ శక్తిమంతంగా మారుతుంది : దేవేగౌడ

బెంగళూరు, అక్టోబర్ 15:రాబోయే రోజుల్లో జాతీయ రాజకీయాల్లో బీఆర్ఎన్ పార్టీ శక్తిమంతంగా మారడంతో పాటు, కీలకపాత్ర పోషిస్తుందని మాజీ ప్రధాని, జేడీఎస్ అధినేత హెచ్‌డీ దేవేగౌడ స్పష్టం చేశారు

. కర్ణాటక రాష్ట్ర తెలంగాణ అసోసియేషన్(ఐఖేం) ప్రతినిధులు సందీప్ కుమార్ మక్తాలా ఇవాళ బెంగళూరులో దేవేగౌడను కలిశారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీపై దేవేగౌడ కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నానని దేవేగౌడ పేర్కొన్నారు.

కర్ణాటకలో బీఆర్ఎస్‌కు తమ పార్టీ పూర్తిస్థాయి మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఉద్యమంలో భాగంగా వరంగల్‌లో నిర్వహించిన టీఆర్ఎస్ బహిరంగ సభకు తాను కూడా హాజరై మద్దతు ప్రకటించానని దేవేగౌడ గుర్తు చేశారు. ఇది తన రాజకీయ జీవితంలో చాలా ముఖ్యమైన ఘట్టంగా భావిస్తున్నానని మాజీ ప్రధాని చెప్పారు.

బీఆర్ఎన్ పార్టీ జాతీయ రాజకీయాల్లో ఒక గుణాత్మక మార్పును తీసుకొస్తుందన్నారు. రాబోయే రోజుల్లో జాతీయ రాజకీయాల్లో బీఆర్ఎస్ శక్తిమంతంగా మారుతుందని దేవేగౌడ ధీమా వ్యక్తం చేశారు.

తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మధ్య సంస్కృతి, సంప్రదాయాల బలోపేతానికి కృషి చేస్తున్న సందీప్ కుమార్ మక్తాలాపై దేవేగౌడ ప్రశంసలు కురిపించారు.

# నెంబర్ ప్లేట్ లేని వాహనాలు సీజ్.. పెద్దపల్లి డీసీపీ రూపేష్



కరీంనగర్, అక్టోబర్ 15 (నేటినిజం ప్రతినిధి): నెంబర్ ప్లేట్ లేని వాహనాలు సీజ్ చేస్తున్నామని పెద్దపల్లి డీసీపీ రూపేష్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అయ్యప్ప కూడలిలో వాహనాల తనిఖీ నిర్వహించి నంబర్ ప్లేట్ లేని వాహనాలు సీజ్ చేయడంతో పాటు ధృవీకరణ పత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఇకపై ప్రతి రోజూ వాహనాల తనిఖీ నిర్వహిస్తామన్నారు. వాహన దారులు తప్పని సరిగా రవాణా శాఖ నిబంధనలు పాటించాలన్నారు.

మైనర్ లకు వాహనాలు ఇస్తే యజమానులపై కేసులు నమోదు చేస్తామన్నారు. జిల్లాలో స్పీడ్ గన్ లు ఏర్పాటు చేశామని, అతి వేగంగా వెళితే జరిమానాలు తప్పవని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్షతో పాటు జరిమానాలు తప్పవన్నారు. తనిఖీల్లో సిఐ లు ప్రదీప్ కుమార్, అనిల్ కుమార్, ఎస్ఐ లు రాజేష్, శ్రీనివాస్, దత్తు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# పండగ సీజన్‌లో పాల ధరల భారం : లీటర్‌కు రూ 2 పెంచిన అమూల్

అహ్మదాబాద్, అక్టోబర్ 15: పండగ సీజన్‌లో వినియోగదారులపై భారం మోపేలా అమూల్ పాల ధరలు పెరిగాయి. అమూల్ బ్రాండ్ పేరుతో పాల ఉత్పత్తులు విక్రయిస్తున్న గుజరాత్ కో ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లీటర్ పాలను రూ 2 పెంచింది. తాజా పెంపుతో ఫుల్ క్రీం మిల్క్ లీటర్‌కు రూ 61 నుంచి రూ 63కు చేరింది.

అమూల్ పాల ధరలు పెరగడంతో వంటింటి బడ్జెట్ మరింత భారం కానుంది. ఏడాది చివరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న గుజరాత్‌లో అమూల్ పాల ధరలను పెంచకపోవడం గమనార్హం. గుజరాత్ మినహా ఇతర రాష్ట్రాలన్నింటిలో ఫుల్ క్రీం పాలు, గేదె పాలను అమూల్ లీటర్‌కు రూ 2 పెంచిందని గుజరాత్ కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ ఎండీ ఆర్ఎస్ సోధి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

డైరీ ఫ్యాట్ ధరలు పెరగడంతో గోల్డ్, బఫెలో మిల్క్ ధరలను లీటర్‌కు రూ 2 చొప్పున పెంచినట్టు ఆయన వివరించారు. ఈ ఏడాది ఆగస్ట్‌లో కూడా అమూల్ గోల్డ్, శక్తి, తాజా మిల్క్ బ్రాండ్ల ధరను లీటర్‌కు రూ 2 చొప్పున పెంచింది. ఇక లంపీ వైరస్‌తోనూ ఉత్తరాది రాష్ట్రాల్లో పాల తయారీ, సరఫరా వ్యవస్థలపై పెను ప్రభావం చూపింది. ఈ వ్యాధితో ఇప్పటికే దేశవ్యాప్తంగా దాదాపు లక్ష పశువులు మరణించాయి.

# దేశాన్ని ముక్కలు చేయడమే బీజేపీ, ఆరెస్సెస్‌ల సిద్ధాంతం : రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 15:: భారత్ జోడో యాత్ర వేదికగా కాషాయ పార్టీపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ నిప్పులు చెరిగారు. కర్నాటకలోని బళ్లారిలో శనివారం జరిగిన మెగా ర్యాలీలో బీజేపీ, ఆరెస్సెస్‌లపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశాన్ని ముక్కలు చేయడమే బీజేపీ, ఆరెస్సెస్‌ల సిద్ధాంతమని ఆయన మండిపడ్డారు. దేశాన్ని చీల్చేందుకు బీజేపీ, ఆరెస్సెస్‌లు పూనుకుంటున్నాయని ప్రజలు భావిస్తుండటంతోనే దేశాన్ని కలిపిఉంచేందుకు ప్రజలను ఐక్యం చేసేందుకు తన పాదయాత్రకు భారత్ జోడో యాత్రగా నామకరణం చేశామని చెప్పారు.

బళ్లారిలో జరిగిన భారీ బహిరంగ సభలో కేపీసీసీ చీఫ్ డీకే శివకుమార్, కాంగ్రెస్ సీనియర్ నేత సిద్ధరామయ్య సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని నేతలు ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ యాత్రతో కర్నాటకలో పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజం నెలకొందని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు.సెప్టెంబర్ 7న తమిళనాడులోని కన్యాకుమారి నుంచి రాహుల్ ప్రారంభించిన భారత్ జోడో యాత్ర 38వ రోజుకు చేరుకోగా ఇప్పటివరకూ ఆయన వేయి కిలోమీటర్లు పైగా నడిచారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పరిస్థితిని మెరుగుపరిచే వ్యూహంతో చేపట్టిన ఈ యాత్ర 12 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాల మీదుగా 3570 కిలోమీటర్లు సాగుతూ జమ్ము కశ్మీర్‌లో ముగుస్తుంది. సార్వత్రిక ఎన్నికల నాటికి కాంగ్రెస్‌ను బలోపేతం చేసే లక్ష్యంతో రాహుల్ యాత్ర సాగుతోంది.

# బీజేపీ అసత్య ప్రచారాలను నమ్మొద్దు : బాలరాజ్ యాదవ్

చౌటుప్పల్, అక్టోబర్ 15: తెలంగాణ ప్రభుత్వంపై బీజేపీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మొద్దని షీప్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ మునుగోడు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని తూప్రాన్ పేట, దండు మల్కాపూర్, ఖైతాపూర్ గ్రామాల్లో యాదవ, కురుమ సోదరులను కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

మునుగోడు ఉప ఎన్నికలో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు.తెలంగాణ ప్రభుత్వం అన్ని గ్రామాల్లో గొల్ల,కురుమ ఆర్థిక అభివృద్ధి కోసం గొర్రెలను పంపిణీ చేసిందని తెలిపారు. మొదటి విడత లో 70 కోట్లు , రెండో విడత లో సుమారు 93 కోట్లతో 12661 మంది లబ్ధిదారులకు గొర్రెలు పంపిణీ చేస్తున్నామని నిధులు వారివారి అకౌంట్లలో జమ అయ్యాయని వివరించారు. అకౌంట్ లో జమ చేయబడ్డ డబ్బులకు ఫ్రీజింగ్ లేదని వెల్లడించారు. గొర్రెల పథకం మీద రాజగోపాల్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.



# ప్రశాంత వాతావరణంలో జరిగేలా అందరు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయండి

మెదక్, అక్టోబర్ 15 (నేటినిజం ప్రతినిధి):టి.ఎస్.పి.ఎస్.సి. నిర్దేశించిన మార్గదర్శకాలకనుగుణంగా గ్రూప్-1 పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అందరు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయవలసినదిగా జిల్లా కలెక్టర్ ఎస్. హరీష్ ఆదేశించారు. ఆదివారం ఉదయం 10. 30 గంటల నుడి మధ్యాన్నం 1 .00 గంట వరకు నిర్వహించనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ఏర్పాట్లపై అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, రమేష్, జోనల్ అధికారులు, లయజన్ , సహాయ లయజన్ అధికారులు, కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లతో టెలికాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ జిల్లాలో 3,293 మంది అభ్యర్థులు పరీక్షలు వ్రాయుటకు వీలుగా ఏడు కేంద్రాలను ఏర్పాటు చేసి, సిబ్బందిని నియమించామని, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పిఎస్సి బుక్ లెట్ లోని మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలుచేస్తూ పరీక్షలు సజావుగా నిర్వహించాలని సూచించారు. అభ్యర్థులను ఉదయం 8. 30 గంటల నుండి పరీక్షా కేంద్రాలకు అనుమతించాలని, ముందుగా చెకింగ్ చేసిన అనంతరం బయో మెట్రిక్ విధానం ద్వారా పరిశీలించి హాల్ టికెట్ పై హోలోగ్రాం వేసిపంపాలని అన్నారు. 10. 15 గంటల తరువాత ఎట్టి పరిస్థితులలోను అభ్యర్థులను అనుమతించరాదని స్పష్టం చేసారు. అభ్యర్థులు హాల్ టికెట్ నెంబరు, ఓఎమ్.ఆర్ షీట్ లో బుక్ లెట్ సంఖ్య, కేంద్రం కోడ్ సరిగ్గా వేసేలా చూడాలని అన్నారు. లయజన్ అధికారులు పరీక్ష నిర్వహణ ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, చీఫ్ సూపరింటెండెంట్ గదిలో సి.సి. కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేస్తుండాలని అన్నారు. పరీక్ష అనంతరం చెక్ లిస్ట్ ప్రకారం అప్పగించాలని ఇందులో ఎలాంటి పొరపాట్లకు తావివ్వరాదని ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో జోనల్ అధికారులు, లయజన్ , సహాయ లయజన్ అధికారులు, చీఫ్ సూపెరింటెండెంట్లు , ఆర్.డి.ఓ. సాయి రామ్, జిల్లా సైన్స్ అధికారి రాజి రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. యూనుస్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ యాత్రలో పాల్గొన్న మల్లికార్జున్ ఖర్గే

న్యూఢిల్లీ, అక్టోబర్ 15: కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల బరిలో నిలిచిన సీనియర్ నేత మల్లికార్జున్ ఖర్గే బళ్లారిలో శనివారం రాహుల్ గాంధీతో కలిసి భారత్ జోడో యాత్రలో పాల్గొన్నారు. గతంలో కేంద్ర మంత్రిగా వ్యవహరించిన ఖర్గే ప్రస్తుతం లోక్‌సభలో కాంగ్రెస్ నేతగా వ్యవహరిస్తున్నారు.

సొంత రాష్ట్రంలో రాహుల్ పాదయాత్రలో తొలిసారిగా పాలుపంచుకున్న ఖర్గే బళ్లారిలో జరిగిన మెగా ర్యాలీలోనూ పాల్గొన్నారు. సెప్టెంబర్ 30న కర్నాటకలో ప్రవేశించిన భారత్ జోడో యాత్ర 21 రోజుల పాటు 511 కిలోమీటర్ల పొడవున సాగుతూ అక్టోబర్ 20న ముగియనుంది.

ఇక కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల బరిలో నిలిచిన ఖర్గే మరో సీనియర్ నేత శశి థరూర్‌తో పోటీ పడుతున్నారు. 1972లో రాజకీయాల్లో ప్రవేశించిన ఖర్గే 2008 వరకూ ఏకంగా పది సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2009 నుంచి పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నారు.

# అంటార్కిటికాలో 1100 మైళ్ల దూరం ట్రెక్- ఒంటరిగా పయనించనున్న ప్రీత్ చాంది



న్యూఢిల్లీ, అక్టోబర్ 15:అంటార్కిటికాలో ట్రెక్కింగ్ చేయనుంది బ్రిటీష్ ఆర్మీలో ఫిజియోగా చేస్తున్న 33 ఏళ్ల ప్రీత్ చాంది .దాంతో ఇప్పుడు సరికొత్త రికార్డు క్రియేట్ చేయనున్నది. గతంలో దక్షిణ ధ్రువంలో ట్రెక్కింగ్ చేసి చరిత్ర సృష్టించిన ఆ భారతీయ సంతతిరాలు ఇప్పుడు. ఎవరి సహాయం లేకుండా.. ఒంటరిగా ఆమె అంటార్కిటికా ఖండాన్ని చుట్టిరానున్నది. అంటార్కిటికాలో సుమారు 1100 మైళ్ల దూరం ఆమె ట్రెక్ చేయనున్నది. ఈ ఏడాది జనవరిలో దక్షిణ ధ్రువంలో 700 మైళ్లు నడిచి ఆమె రికార్డు క్రియేట్ చేసిన విషయం తెలిసిందే. 40 రోజుల్లోనే ఆమె ఆ ట్రిప్‌ను పూర్తి చేసింది. ఇక అంటార్కిటికా ట్రిప్ కోసం ఆమె 120 కిలోల లగేజీతో ట్రెక్ మొదలుపెట్టనున్నది . అక్కడ మైనస్ 50సీ ఉష్ణోగ్రతలు ఉంటాయి. సుమారు గంటకు 60 మీటర్ల వేగంతో గాలి వీస్తుంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో ప్రీతి చాంది ట్రెక్కింగ్‌కు వెళ్లనున్నది. బ్రిటీష్ ఆర్మీలో ఆమెను పోలార్ ప్రీతిగా పిలుస్తారు. అంటార్కిటికాలో ఆమె 75 రోజులు జర్నీ చేయనున్నది. ఆరంభంలో నెమ్మదిగా వెళ్తూ.. ఆ తర్వాత ఆమె తన వేగాన్ని పెంచుకుంటుందని బ్రిటీష్ ఆర్మీ తన వెబ్‌సైట్‌లో తెలిపింది.


ఆహ్వానం

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, సాహితీ కళాభారతి

సంయుక్త ఆధ్వర్యంలో

అభినవ దాశరథి దోరవేటి రచించిన




దోస్తానా

( పద్య కావ్యం )

ఆవిష్కరణ సభ

ముఖ్య అతిథి శ్రీ జూలూరు గౌరీ శంకర్ గారు
అధ్యక్షులు, తెలంగాణ సాహిత్య అకాడమీ

సభాధ్యక్షులు శ్రీ వెన్నె గౌరీ శంకర్ గారు
అధ్యక్షులు, సాహితీ కళాభారతి

విశిష్ట అతిథి శ్రీ దేశపతి శ్రీనివాస్ గారు
ప్రత్యేక అధికారి, ముఖ్యమంత్రి కార్యాలయం, తెలంగాణ

ఆత్మీయ అతిథి డా. ఏనుగు నరసింహారెడ్డి గారు
అదనపు కలెక్టర్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా

పుస్తక సమీక్షకులు డా. కాంచనపల్లి గోవర్ధన రాజు గారు
సహ సంపాదకులు, తంగేడు పక్షపత్రిక

కృతి స్వీకర్త శ్రీ సయ్యద్ అమీర్ యూసుఫ్ గారు

21.10.2022 సా.5గం.లకు
రవీంద్ర భారతి మినీ హాల్
హైదరాబాద్

కలిసి భోజనంచేద్దాం

అందరూ ఆహ్వానితులే


# దళిత బంధు లబ్ధిదారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



## -ఎంచుకున్న యూనిట్‌తో సక్సెస్ కావాలి
## -డెయిరీ యూనిట్లను డెయిరీలకు టై అప్ చేయాలి
## -లబ్ధిదారులకు మండల స్థాయిలో ఓరియంటేషన్ నిర్వహించాలి

సంగారెడ్డి, అక్టోబర్ 15 (నేటి నిజం ప్రతినిధి): జిల్లాలో దళితబంధు పథకంతో నెలకొల్పిన యూనిట్లను లబ్ధిదారులు విజయవంతంగా నడుపుకుంటూ ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో దళిత బంధు పథకం కింద నెలకొల్పిన వివిధ యూనిట్ల లబ్ధిదారుల స్థితి గతులు, యూనిట్ల అభివృద్ధి , లాభాల పురోగతి తదితర అంశాలపై అదనపు కలెక్టర్ రాజర్షి షా తో కలిసి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, దళిత బంధు నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దళిత బంధు యూనిట్లను మరింత అభివృద్ధి చేసుకోవడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించేలా లబ్ధిదారులు ఎదగాలన్నారు. అందుకు కావాల్సిన పూర్తి సహకారాన్ని ఆయా అధికారులు అందించాలన్నారు. లబ్ధిదారులు తాము తీసుకున్న యూనిట్ తో విజయవంతమై ఆర్థికంగా ఎదిగేలా చూడాల్సిన బాధ్యత ఆయా ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలదని తెలిపారు. ఆయా యూనిట్లకు డబ్బు విడుదల చేసేటప్పుడు సమగ్రంగా యూనిట్ను పరిశీలించాలని ఎంపీడీవోలకు సూచించారు. లబ్ధిదారులకు అందించిన ప్రతి యూనిట్ ను స్వయంగా పరిశీలించాలన్నారు. వారికి అవసరమైన పూర్తి సహకారం అందించాలని సూచించారు. ఎంపీడీవోలు మండల స్థాయిలో ఓరియంటేషన్ నిర్వహించాలని, దళిత బంధు యూనిట్ తో సక్సెస్ అయిన వారితో, ఏ విధంగా విజయవంతంగా యూనిట్ నడుస్తుందన్న విషయాన్ని అందరికీ వివరించేలా మాట్లాడించాలన్నారు. అదేవిధంగా అవసరమైన లబ్ధిదారులకు సపోర్ట్ చేయాలన్నారు. రెగ్యులర్గా పర్యవేక్షించాలని సూచించారు. డెయిరీ యూనిట్లను డెయిరీ లకు టై అప్ చేసి లబ్ధిదారులకు రెగ్యులర్ గా ఆదాయం వచ్చేలా చూడాలన్నారు. వివిధ యూనిట్లు నెలకొల్పిన లబ్ధిదారులకు ఏ విధంగా లాభదాయకంగా ఉంటుందో అధ్యయనం చేయాలని, ఆ మేరకు అవసరమైన సలహాలు , సహాయాన్ని అందించాలన్నారు. లబ్ధిదారులకు ఏది లాభదాయకంగా ఉంటుందో వాటిని అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాక్షికంగా గ్రౌండింగ్ చేసిన యూనిట్లు పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ చేయాలని సూచించారు. లబ్ధిదారులను కలిసి ముఖాముఖి మాట్లాడాలన్నారు. ఇచ్చిన యూనిట్ తో విజయవంతం అయింది, లేనిదీ మరోసారి సమగ్రంగా పరిశీలించి నివేదిక నివ్వాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఆయా యూనిట్లకు ఏదేని సహకారం అవసరమైతే ఆ దిశగా చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారులు యూనిట్లను బాగా అభివృద్ధి చేసుకునేలా ఆయా అధికారులు చొరవ చూపాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజర్షి షా, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి బాబురావు, నియోజకవర్గ ప్రత్యేకాధికారులు డి ఆర్ డి ఓ పిడి శ్రీనివాసరావు, డిపిఓ సురేష్ మోహన్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి సి ఓ ప్రసాద్, పరిశ్రమల శాఖ జిఎం ప్రశాంత్ కుమార్, వ్యవసాయ శాఖ జెడి నరసింహారావు, ఉద్యాన శాఖ అధికారి సునీత, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 16న 75 జిల్లాలలో 75 డిజిటల్ బ్యాంకింగ్ యూనిట్ (డిబియు)లను దేశ ప్రజలకు అంకితం చేయనున్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, అక్టోబర్ 15:ఆర్థిక సేవల ను మరింత మంది కి అందుబాటు లోకి తీసుకుపోయే క్రమం లో మరొక చర్యా అన్నట్లు, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అక్టోబర్ 16వ తేదీ నాడు ఉదయం 11 గంటలకు వీడియో కాన్ఫిరెన్సింగ్ మాధ్యమం ద్వారా 75 డిజిటల్ బ్యాంకింగ్ యూనిట్ లను దేశ ప్రజల కు సమర్పణం చేయనున్నారు. ఈ సందర్భం లో ఆయన సభికుల ను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

ఆర్థిక మంత్రి 2022-23 కేంద్ర బడ్జెట్ ఉపన్యాసం లో భాగం గా, మన దేశాని కి స్వాతంత్ర్యం తాలూకు 75 సంవత్సరాలు పూర్తి అయ్యే సందర్భం లో దేశం లోని 75 జిల్లాల లో 75 డిజిటల్ బ్యాంకింగ్ యూనిట్ (డిబియు)లను ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రకటించారు. దేశం లో మూలమూలన డిజిటల్ బ్యాంకింగ్ తాలూకు ప్రయోజనాలను ప్రజలు అందుకొనేటట్లు చూడాలన్న ధ్యేయం తో ఈ డిబియుల ను ఏర్పాటు చేయడం జరుగుతోంది. ఇవి అన్ని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల పరిధి లో ఏర్పాటవుతున్నాయి. ఈ ప్రయాస లో సార్వజనిక రంగంలోని 11 బ్యాంకు లు, 12 ప్రైవేటు రంగ బ్యాంకు లు మరియు ఒక స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు పాలుపంచుకొంటున్నాయి.

ఈ డిబియుల ను బ్రిక్ ఎండ్ మోర్టార్ అవుట్ లెట్ ల ద్వారా నిర్వహించడం జరుగుతుంది. అక్కడ ప్రజల కు పొదుపు ఖాతా ను తెరవడం, ఖాతా లో నిలవ ఉన్న నగదు ఎంత అనేది సరిచూసుకోవడం, పాస్ బుక్ లో లావాదేవీ ల వివరాల ను అచ్చువేయడం, నిధుల బదలాయింపు, ఫిక్స్‌డ్ డిపాజిట్ లలో పెట్టుబడి పెట్టడం, రుణం కోసం దరఖాస్తు చేయడం, జారీ చేసినటువంటి చెక్కు కు సంబంధించి సొమ్ము చెల్లింపును ఆపివేయాలంటూ ఆదేశించడం, డెబిట్ కార్డు కోసం గాని లేదా క్రెడిట్ కార్డు కోసం గాని దరఖాస్తు పెట్టడం, అకౌంట్ స్టేట్ మెంటు ను పరిశీలించడం, వివిధ పన్నులను చెల్లించడం, బిల్లుల ను చెల్లించడం, నామినేశన్ ను సమర్పించడం మొదలైన అనేక వేరు వేరు డిజిటల్ బ్యాంకింగ్ సౌకర్యాల ను అందుబాటు లోకి తీసుకురావడం జరుగుతుంది.

వినియోగదారులకు ఏమంత ఖర్చు పెట్టవలసిన అవసరం లేకుండా బ్యాంకింగ్ ఉత్పాదనల ను మరియు సేవల ను ఏడాది పొడవునా వారి వీలు ను బట్టి పొందేందుకు డిబియు లు తోడ్పడుతాయి. అవి డిజిటల్ ఫినాన్శల్ లిటరసీ ని విస్తృతం గా వ్యాప్తి లోకి తీసుకువస్తాయి. మరీ ముఖ్యం గా సైబర్ సెక్యూరిటీ విషయం లో చైతన్యాన్ని, అలాగే తత్సంబంధిత జాగ్రత్త చర్యల ను తీసుకొనే అంశాల లో వినియోగదారుల కు అవగాహన ను కలిగించడం పై శ్రద్ధ తీసుకోవడం జరుగుతుంది. అంతేకాక డిబియు లు నేరు గా ఇవ్వజూపే సేవ ల పరంగా గాని లేదా బిజినెస్ ఫెసిలిటేటర్ లు/ కరస్పాండెంట్ ల సేవల పరంగా గాని వినియోగదారుల కు ఏవైనా సమస్య లు తల ఎత్తేటట్లయితే గనక ఆ సమస్యల ను పరిష్కరించడానికి మరియు రియల్ టైం ప్రాతిపదిక న సహాయాన్ని అందించడానికి తగినన్ని పరిష్కార యంత్రాంగాల ను కూడా డిజిటల్ మాధ్యమం ద్వారా సమకూర్చడం జరుగుతుంది.

# మునుగోడు ఉప ఎన్నికల్లో ఎన్ఆర్ఐల మద్దతు అభినందనీయం : మంత్రి జగదీశ్ రెడ్డి



మునుగోడు, అక్టోబర్ 15: తెలంగాణ ఉద్యమంలో ముఖ్యపాత్ర పోషించిన విధంగానే మునుగోడు ఎన్నికల్లోనూ ఎన్ఆర్ఐలు టీఆర్ఎస్‌కు మద్దతు ప్రకటించడం అభినందనీయమని మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో మద్దతు తెలియజేస్తూ ఎన్ఆర్ఐలు ప్రచురించిన గోడపత్రికను రాష్ట్ర ఎఫ్.డీ.సీ చైర్మన్ అనిల్ కుర్మాచలం, టీఆర్ఎస్ ఎన్ఆర్ఐ నాయకుల సమక్షంలో మంత్రి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టీఆర్ఎస్ యూకే-లండన్ శాఖలు తెలంగాణాకు మద్దతుగా నిర్వహించిన కార్యక్రమాలు ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలిచాయన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో పరుగులు పెట్టిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం పై ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగిందన్నారు.ఎన్నికల్లో బీజేపీని మట్టి కరిపించేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నారని, ఆ పార్టీకి దక్కేది మూడో స్థానమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ యూకే నాయకులు శానబోయిన రాజ్ కుమార్, వల్లాల శ్రీనివాస్, ప్రవీణ్, సుభాశ్, రావుల పృథ్వి, స్థానిక నాయకులు నరేశ్ గౌడ్, రమేశ్, కార్తీక్,రాజుగౌడ్ పాల్గొన్నారు.

# పెద్దకర్మలో పాల్గొన్న ఆత్మకమిటీ చైర్మన్,ఎంపీపీ

ఖమ్మం, అక్టోబర్ 15 (నేటినిజం ప్రతినిధి): కొనిజర్ల మండలం లోని మేకలకుంట గ్రామ సర్పంచ్ గుగులోత్ నరసింహారావు ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. శనివారం జరిగిన సర్పంచ్ సంస్కరణ సభలో ఆత్మ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, స్థానిక ఎంపీపీ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారు మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ గా నరసింహారావు చేసిన సేవలను అభినందించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూడా డైరెక్టర్ బండారు కృష్ణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పెద్దమునగాల సర్పంచ్ పరికపల్లి శ్రీను, టిఆర్ఎస్ పార్టీ దొండపునేని రామారావు, రాయల పుల్లయ్య, పోట్లపల్లి శేషగిరిరావు, ఏలూరి శ్రీనివాసరావు, షైక్ దాదాసాహెబ్, ఎంపీటీసీల సంగం మండల అధ్యక్షులు



బుర్రా ప్రసాద్, ఎస్సిసెల్ మండల అధ్యక్షులు గోపవరం సర్పంచ్ అద్దంకి చిరంజీవి, బిసి సెల్ మండల అధ్యక్షులు రచ్చ రామకోటయ్య, యువజన విభాగం మండల అధ్యక్షులు వడిత్య రంగారావు, సర్పంచ్లు రంగు సత్యనారాయణ, షైక్ అబ్జల్ బీ, షైక్ రోషన్ బేగ్, ఎంపీటీసీలు గుండ్ల కోటేశ్వరరావు, లలిత కుమారి, విజయ, కుమారి, మండల నాయకులు కొనకంచి మోషే, దరవత్ బాబులాల్, లకవత్ దేవేందర్, తేజావత్ మదన్, కనగంటి రావు, కావూరి శ్రీను, గండమాల ఆశీర్వాదం, బాణోత్ రవి, బోడా వెంకన్న, బాణోత్ రమేష్, షైక్ జాన్ పాషా, చింతల మల్లి, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# క్రెడిట్ కార్డు యూజర్లకు ఎస్బీఐ షాక్.. కొత్తగా 'రెంట్ పేమెంట్' చార్జీ

హైదరాబాద్, అక్టోబర్ 15:ప్రముఖ ఐసీఐసీఐ బ్యాంకు బాటలో ఎస్బీఐ ప్రయాణిస్తున్నది. రెంట్ పేమెంట్స్‌పై చార్జీలు వసూలు చేయాలని ఎస్బీఐ నిర్ణయించింది. అంటే ఎస్బీఐ క్రెడిట్ కార్డు యూజర్లు నెలవారీగా రెంట్ పేమెంట్ చేస్తే కొత్తగా చార్జీ చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు రెంట్ పేమెంట్స్‌పై చార్జీలు వసూలు చేయలేదు ఎస్బీఐ. అంతే కాదు.. నెలవారీగా ఈఎంఐ ట్రాన్సాక్షన్లపై ప్రస్తుతం అమలు చేస్తున్నట్లు ప్రాసెసింగ్ ఫీజు పెంచి వేసింది.

ఐసీఐసీఐ బ్యాంకు బాటలోనే ఎస్బీఐ

పెరిగిన ఫీజులు, చార్జీలు వచ్చేనెల 15 నుంచి అమల్లోకి వస్తాయని శనివారం ప్రకటించింది ఎస్బీఐ కార్డు. వీటికి అదనంగా 18 శాతం జీఎస్టీ వడ్డింపు ఉంటుంది. ఈ మేరకు తన ఖాతాదారులకు ఎస్బీఐ ఎస్సెమ్మెస్‌లు పంపుతున్నది. దీని ప్రకారం ప్రస్తుతం ఉన్న ప్రాసెసింగ్ ఫీజు రూ.99కి అదనంగా రూ.100 పెంచుతున్నట్లు వెల్లడించింది. రెంటల్ చార్జీతోపాటు ఈఎంఐ ప్రాసెసింగ్ ఫీజులపై జీఎస్టీ 18 శాతం అదనంగా చెల్లించాల్సి ఉంటుంది.

రెంట్ పేమెంట్ మీద చార్జీలు, పన్నులు అదనం

ఇంటి అవసరాల కోసం ఏదైనా వస్తువు కొనుగోలు చేస్తే.. ఆ మొత్తాన్ని ఈఎంఐగా మారిస్తే.. ప్రస్తుతం 99+ పన్నులు వసూలు చేస్తూ వచ్చింది. వచ్చే నెల 15 నుంచి ప్రాసెసింగ్ ఫీజు రూ.100 పెంపుతో రూ.199+ చెల్లించాల్సి ఉంటుంది. ఉదాహరణకు మీరు నెల వారీగా రూ.12 వేలు రెంట్ పే చేస్తున్నారనుకుందాం. ఆ రెంటు పేమెంట్‌తోపాటు రూ.99 ప్రాసెసింగ్ ఫీజు, జీఎస్టీ రూ.17.82 చెల్లించాలి. ఇప్పటి వరకు రెంట్ పేమెంట్స్ మీద చార్జీలు విధించ లేదు. కానీ, ఇక నుంచి రెంటల్ పేమెంట్స్‌పై చార్జీలు వసూలు చేయనున్నది. అంటే, రెంట్ పేమెంట్ మీద రూ.99+ చార్జీలు, పన్నులు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది.

'రెంట్‌పే' ఆప్షన్ మీద బ్యాంకుల ఫోకస్

ఇప్పుడు బ్యాంకులు థర్డ్ పార్టీ పేమెంట్ సంస్థలు అందిస్తున్న 'రెంట్‌పే' ఆప్షన్ మీద ఫోకస్ పెట్టాయి. క్రెడిట్ కార్డు ద్వారా స్వల్ప చార్జీలతో రెంట్ పేమెంట్ ఆప్షన్‌ను థర్డ్ పార్టీ పేమెంట్స్ సంస్థలు అందుబాటులోకి తెచ్చాయి. ఎస్బీఐ తన క్రెడిట్ కార్డు యూజర్లు జరిపే రెంట్ పేమెంట్ ట్రాన్సాక్షన్లపై రూ.99+ ప్రకారం చార్జీలు వసూలు చేయనున్నది. ఇంతకుముందు ప్రముఖ ప్రయివేట్ ఐసీఐసీఐ బ్యాంక్.. రెంట్ పేమెంట్స్ మీద ఒక శాతం ఫీజు వసూలు చేయాలని నిర్ణయించింది. ఐసీఐసీఐ క్రెడిట్ కార్డులపై రెంట్ పేమెంట్స్ జరిపితే వసూలు చేసే ఒకశాతం చార్జీ ఈ నెల 20 నుంచి అమల్లోకి రానున్నది. ఐసీఐసీఐ బ్యాంకు బాటలోనే ఎస్బీఐ ప్రయాణించనున్నది.

క్రెడిట్ కార్డు యూజర్లకు థర్డ్‌పార్టీ యాప్స్ ఫెసిలిటీ ఇలా

వాస్తవంగా రెంట్ పేమెంట్, మెయింటెనెన్స్ పేమెంట్స్ అనేవి బయటకు చెప్పే కబుర్లేనని అంటున్నారు. నిజంగా జరుగుతున్నది వేరని ఆర్థిక వేత్తలు, బ్యాంకింగ్ నిపుణులు చెబుతున్నారు. పలువురు క్రెడిట్ కార్డు యూజర్లు తమకు క్యాష్ అవసరమైనప్పుడు రెంటల్ పేమెంట్స్, మెయింటెనెన్స్ ఆప్షన్ ఎంచుకుంటున్నారని విమర్శలు ఉన్నాయి.

రెంటల్ చార్జీలు ప్లస్ జీఎస్టీ వడ్డింపు ఇలా

క్రెడ్, పేటీఎం, మైగేట వంటి థర్డ్ పార్టీ యాప్‌లు క్రెడిట్ కార్డు యూజర్లకు నామమాత్రపు చార్జీ పేమెంట్ ద్వారా రెంట్ పేమెంట్ ఆప్షన్ కల్పించాయి. ఉదాహరణకు క్రెడిట్ కార్డు ద్వారా రెంట్ పేమెంట్ చేస్తే క్రెడ్ సంస్థ 1-1.75 శాతం సర్వీసు చార్జీ వసూలు చేస్తున్నది. ఇక నుంచి ఈ సర్వీస్ చార్జీతోపాటు రెంట్‌పేమెంట్ ఫీజు, జీఎస్టీ అదనంగా పే చేయాల్సి ఉంటుంది.

క్రెడిట్ కార్డు క్యాష్ లావాదేవీలపై భారీ చార్జీల మోత

క్రెడిట్ కార్డుల నుంచి నేరుగా క్యాష్ లావాదేవీలు జరిపితే భారీగా ఫీజులు చెల్లించాల్సి వస్తుంది. ఈ భారాన్ని తప్పించుకోవడానికి క్రెడిట్ కార్డు యూజర్లు థర్డ్ పార్టీ పేమెంట్ సంస్థలు ఇచ్చిన ఆప్షన్ ఎంచుకుంటున్నారని తేలింది. ఈ క్రమంలోనే ఎస్బీఐ, ఇంతకుముందు ఐసీఐసీఐ బ్యాంక్.. రెంట్ పేమెంట్స్‌పై చార్జీలు అమల్లోకి తీసుకొచ్చాయి. రెంటల్ పేమెంట్స్ మీద ఇతర బ్యాంకులు కూడా చార్జీలు వసూలు చేయనున్నాయని సమాచారం.

# గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో సినీ ప్రముఖులు



హైదరాబాద్, అక్టోబర్ 15:రాజ్యసభ సభ్యుడు సంతోష్‌కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో గజల్ సంగీత దర్శకుడు కుల్దీప్ సింగ్, గాయకుడు జస్వీందర్ సింగ్, రచయిత షకీల్ షాయర్ పాల్గొన్నారు. భారత రత్న, మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలామ్ జయంతి సందర్భంగా గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా జూబ్లీహిల్స్ జీహెచ్ఎంసీ పార్క్‌లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యక్రమంలో పాల్గొనడంపై హర్షం వ్యక్తం చేశారు. మొక్కలను పెంచడం ద్వారా పచ్చదనం పెరిగి.. పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని, మానవాళి సురక్షిత జీవనం గడుపుతుందన్నారు.

ప్రకృతికి, సంగీతానికి విడదీయలేని అనుబంధం ఉందని, ఈ రెండింటితోనే మన జీవితాలు సంపూర్ణ ఆరోగ్యంతో, సంతోషంగా ఉంటాయన్నారు. ఇతర నగరాలతో పోలిస్తే.. హైదరాబాద్ పచ్చదనాన్ని సంతరించుకొని.. ఇక్కడ ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొన్నదన్నారు. ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. గ్రీన్‌ఇండియా చాలెంజ్ కో ఫౌండర్స్ కరుణాకర్ రెడ్డి, రాఘవ పాల్గొని ఎంపీ సంతోష్ కుమార్ వృక్షవేదం పుస్తకాన్ని గజల్ సంగీత దర్శకుడు కుల్దీప్ సింగ్, గాయకుడు జస్వీందర్ సింగ్, రచయిత షకీల్ షాయర్‌కు బహూకరించారు. కార్యక్రమంలో నిర్మాత కొనతం లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ఎస్బీఐ ఇండ్ల రుణాలు పిరం.. ఎంసీఎల్ఆర్ 25 బేసిక్ పాయింట్లు పెంపు

న్యూఢిల్లీ, అక్టోబర్ 15:భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) ఇండ్ల రుణాలు పిరం కానున్నాయి. అన్ని టెన్యూర్‌ల రుణాలపై ఎస్బీఐ తన మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్ (ఎంసీఎల్ఆర్)ను 25 బేసిక్ పాయింట్లు (బీపీఎస్) పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. నూతన ఎంసీఎల్ఆర్ రేట్లు శనివారం నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించింది. ఆర్బీఐ రెపోరేట్ పెంపునకు అనుగుణంగా ఎస్బీఐ ఎంసీఎల్ఆర్ రేట్ ఓవర్‌నైట్, నెల, మూడు నెలల గడువు గల రుణాలపై 7.35 నుంచి 7.60 శాతం, ఆరు నెలల టెన్యూర్‌పై 7.65 నుంచి 7.90, ఏడాది గడువు గల లోన్‌పై 7.70 నుంచి 7.95 శాతం ఎంసీఎల్ఆర్ పెరిగింది. రెండేండ్ల టెన్యూర్ రుణంపై 7.90 నుంచి 8.15 శాతానికి, మూడేండ్ల టెన్యూర్ రుణంపై 8 నుంచి 8.25 శాతానికి ఎంసీఎల్ఆర్ పెరుగుతుందని ఎస్బీఐ వెబ్‌సైట్ ప్రకటించింది.కస్టమర్లు తీసుకునే రుణాలపై బ్యాంకులు వసూలు చేసే కనీస వడ్డీరేటే..ఎంసీఎల్ఆర్ లేదా మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్-బేస్డ్ లెండింగ్ రేట్. భారతీయ రిజర్వు బ్యాంక్ (ఆర్బీఐ).. వివిధ రుణాలపై 2016లో ఎంసీఎల్ఆర్ పాలసీని ప్రవేశపెట్టింది. 2019 సెప్టెంబర్ 30 వరకు ఎంసీఎల్ఆర్ లింక్డ్ రుణాలను బ్యాంకులు అమలు చేశాయి. బ్యాంకుల రుణాలపై ఖరారు చేసే బెంచ్‌మార్క్ వడ్డీరేటే ఎంసీఎల్ఆర్.రుణంపై వడ్డీరేటు పెరిగితే ఎంసీఎల్ఆర్ ఆటోమేటిక్‌గా రుణాల కాస్ట్‌పై ప్రభావం చూపుతుంది. రుణాలపై వడ్డీరేటు పెరిగితే నెలవారీ ఈఎంఐలు ఆటోమేటిక్‌గా పెరుగుతాయి. ఎంసీఎల్ఆర్ లింక్డ్ రుణాలు తీసుకున్న రుణ గ్రహీతలు ఎక్కువ ఈఎంఐలు చెల్లించాల్సి

## కర్ణాటకలో బీజేపీ సర్కారు ఎస్సీ, ఎస్టీలకు వ్యతిరేకం: రాహుల్‌గాంధీ

బళ్లారి, అక్టోబర్ 15:కర్ణాటకలో బసవరాజ్ బొమ్మై నేతృత్వంలోని బీజేపీ సర్కారుపై కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. కర్ణాటక ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు పూర్తిగా వ్యతిరేకమని మండిపడ్డారు. బీజేపీ పాలనలో ఎస్సీ, ఎస్టీలపై దాడులు పెరుగుతున్నాయని ఆరోపించారు. భారత్ జోడో యాత్రలో భాగంగా బళ్లారి నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు.

బసవరాజ్ బొమ్మై సర్కారు 40 శాతం కమిషన్ సర్కారు అని రాహుల్‌గాంధీ ఎద్దేవా చేశారు. కర్ణాటకలో ఏ పనికి సంబంధించిన కాంట్రాక్ట్ కావాలన్నా ప్రభుత్వానికి 40 శాతం కమిషన్ ముట్టజెప్పాల్సిందేనని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగాలు కూడా ప్రభుత్వానికి పైసలు ముట్టజెప్పగలిగిన వాళ్లకే ఇస్తున్నారని వ్యాఖ్యానించారు.

ఎస్సై ఉద్యోగం కావాలంటే ప్రభుత్వానికి 80 లక్షలు ఇవ్వాలని అన్నారు. కర్ణాటక సర్కారు కమిషన్‌ల కక్కుర్తికి తట్టుకోలేక కాంట్రాక్టర్ ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని రాహుల్ గుర్తుచేశారు.

## విశాఖలో వెలగని స్ట్రీట్ లైట్లు.. జనసైనికుల సెల్‌ఫోన్ల లైటింగ్‌తో పవన్ ర్యాలీ

అమరావతి: అక్టోబర్ 15:ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటన కోసం ఇవ్వాల (శనివారం) సాయంత్రం విశాఖ చేరుకున్నారు జనసేన అధినేత పవన్ కల్యాణ్. అయితే.. ఆయనకు ఆ పార్టీ శ్రేణుల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. అదే సమయంలో విచిత్ర పరిస్థితులు కూడా ఏర్పడ్డాయి. శనివారం సాయంత్రం చీకటిపడే సమయంలో విశాఖ ఎయిర్ పోర్టుకు చేరుకున్న పవన్, ఎయిర్ పోర్టు నుంచి బీచ్ రోడ్డులోని నోవాటెల్ కు ర్యాలీగా బయలుదేరారు. ఈ సందర్భంగా పవన్ ర్యాలీ సాగే మార్గంలో రోడ్డుకు ఇరువైపులా స్ట్రీట్ లైట్లు బంద్? అయ్యాయి. అయినా వెనక్కు తగ్గని పవన్ కల్యాణ్ చీకట్లోనే ర్యాలీతో ముందుకు సాగారు. రేపు విశాఖ పోర్టులోని కళావేదికలో జనసేన ఉత్తరాంధ్ర జనవాణిని పవన్ నిర్వహించనున్నారు.

ఇక.. విమానాశ్రయం నుంచి నోవాటెల్ కు బయలుదేరిన పవన్ వెంట భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు ర్యాలీగా బయలుదేరాయి. పవన్ కాన్వాయ్‌కు ముందుగా జన సైనికులు బైక్ ర్యాలీతో ముందుకు సాగారు. ఈ సందర్భంగా స్ట్రీట్ లైట్లు వెలగని విషయాన్ని గమనించిన జనసేన శ్రేణులు తమ సెల్ ఫోన్లలోని లైటింగ్‌ను ఆన్ చేశారు. ఈ సెల్ ఫోన్ల లైటింగ్‌లోనే పవన్ ర్యాలీ ముందుకు సాగింది.

## కొత్త వాతావరణ-పీడన హైడ్రోజన్ రహిత తక్కువ-కార్బన్ కలిగిన డీసల్ఫరైజేషన్

న్యూఢిల్లీ, అక్టోబర్ 15:ముడి చమురు, అనేక పెట్రోలియం శుద్ధి ప్రక్రియల్లో సల్ఫర్-కలిగిన హెటెరోసైక్లిక్ ఆరోమాటిక్ కాంపౌండ్స్ (ాఅఊంఅ) ఉన్నాయి. ఇవి ఆస్తుల క్షయం, పేలవమైన ఇంధన నాణ్యత, ఆరోగ్య సమస్యలు, పర్యావరణ సమస్యలకు కారణమవుతున్నాయి.

పెట్రోలు, డీజిల్, జెట్ ఇంధనం, కిరోసిన్, ఇంధన చమురు వంటి శుద్ధి ప్రక్రియల్లో దాని తుది వినియోగానికి ముందు సల్ఫర్ తగ్గింపు కోసం చికిత్స చేయవలసి ఉంటుంది. సాంప్రదాయకంగా, అటువంటి చికిత్సల్లో ఖరీదైన, అధిక-పీడన హైడ్రోజన్, అధిక-ఉష్ణోగ్రత కార్యకలాపాలు, ముఖ్యమైన మూలధన పెట్టుబడి, అలాగే అవసరమైన డీసల్ఫరైజేషన్‌ను ప్రభావితం చేయడానికి గణనీయమైన అనుబంధిత నికర గ్రీన్‌హౌస్ ఉద్గారాలు (కార్బన్ ఫుట్‌ప్రింట్) ఉన్నాయి.

దీనిని పరిష్కరించడానికి, ఊఎఖీ-ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం చే ఈ అధునాతన సింగిల్-స్టెప్ హైడ్రోజన్-రహిత డీసల్ఫరైజేషన్ ప్రక్రియను అభివృద్ధి చేశారు.

వివిధ వనరుల నుండి ముడి చమురు, భారతదేశంలోని అనేక రిఫైనరీల నుండి సల్ఫర్-కలిగిన ప్రవాహాలు పరీక్షించబడ్డాయి; చికిత్స చేయబడిన స్ట్రీమ్ యొక్క నిర్దిష్ట స్వభావాన్ని బట్టి 90 శాతం వరకు సల్ఫర్ కంటెంట్ ప్రక్రియ ద్వారా తొలగించబడుతుంది.

ప్రక్రియ ద్వారా భాగాల నుండి ఉత్పత్తి చేయబడిన రూపాంతరం చెందిన సల్ఫర్ సమ్మేళనాలు సాధారణ వడపోత ప్రక్రియ ద్వారా డీ-సల్ఫరైజ్డ్ ముడి చమురు లేదా ఇతర రిఫైనరీ స్ట్రీమ్‌ల నుండి సులభంగా వేరు చేయబడతాయి. రహదారి నిర్మాణం మరియు పూతలు వంటి బల్క్ అప్లికేషన్‌లలో వారి మార్గాన్ని అందిస్తాయి.

సులభతరమైన, చవకైన ప్రక్రియ, తేలికపాటి ఉష్ణోగ్రతల వద్ద పెట్రోలియం ప్రవాహాల యొక్క బల్క్ ప్రాసెసింగ్ కోసం సంభావ్యంగా రూపాంతరం చెందగల తక్కువ-కార్బన్ డీసల్ఫరైజేషన్ పరిష్కారాన్ని అందిస్తుంది.

ముఖ్యంగా సముద్ర మరియు పారిశ్రామిక తాపన అనువర్తనాల కోసం ముడి చమురు మరియు రిఫైనరీ స్ట్రీమ్‌ల యొక్క ప్రస్తుత డీసల్ఫరైజేషన్ కాన్ఫిగరేషన్‌ను ఖరీదైన హైడ్రోజన్‌ను ఉపయోగించకుండా ఖర్చుతో కూడుకున్న పద్ధతిలో మార్చగల సామర్థ్యాన్ని కలిగి ఉంది..

కీలకమైన పేటెంట్‌లు అంతర్జాతీయంగా దాఖలు చేయడం జరిగింది. ట్రేడ్‌మార్క్ రక్షణతో సహా అదనపు ఫైలింగ్‌లు పురోగతిలో ఉన్నాయి. ఊఎఖీ-ఎఎఖ సాంకేతికత యొక్క సహకార పరిశోధన, అభివృద్ధి, స్కేల్-అప్ మరియు వాణిజ్య విస్తరణ కోసం ప్రత్యేకం కాని ప్రాతిపదికన భాగస్వామిగా ఉండటానికి ఆసక్తి ఉన్న పరిశ్రమలను ఆహ్వానిస్తుంది.

ఊఎఖీ-ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ యొక్క 37 రాజ్యాంగ ప్రయోగశాలలలో ఒకటి, 1960లో స్థాపించబడింది.

గౌరవనీయులైన ప్రధానమంత్రి నేతృత్వంలోని స్వయంప్రతిపత్తి కలిగిన సొసైటీ. ఊఎఖీ-ఎఎఖ భారతదేశం శిలాజ ఇంధన దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించే లక్ష్యంతో సాంకేతికతలు, ఉత్పత్తులు మరియు సేవలను అభివృద్ధి చేసి అందిస్తుంది.

ప్రపంచ చమురు మరియు గ్యాస్ రంగం యొక్క పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడంలో తోడ్పాటును అందిస్తుంది. కార్బన శక్తి పరివర్తన కోసం సామర్థ్యాన్ని పెంపొందించడం, ఆలోచనా నాయకత్వం, శక్తి ఉత్పత్తి మరియు శక్తి వినియోగదారు పరిశ్రమల విస్తృత శ్రేణిలో ఉన్నాయి.

## కలుషిత నీరు తాగి 35 మందికిపైగా విద్యార్థులకు అస్వస్థత- ఒకరు మృతి

న్యూఢిల్లీ, అక్టోబర్ 15: కలుషిత నీరు తాగి 35 మందికిపైగా విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. నీట్ శిక్షణ పొందుతున్న ఒక యువకుడు కామెర్లతో మరణించాడు. పోటీ పరీక్షల శిక్షణకు పేరుగాంచిన రాజస్థాన్‌లోని కోటాలో ఈ సంఘటన జరిగింది.

దేశంలోని నలు మూలలకు చెందిన యువతీ,యువకులు జవహర్ నగర్‌లోని కోచింగ్ సెంటర్లలో శిక్షణ పొందుతూ అక్కడి హాస్టళ్లలో ఉంటున్నారు. అయితే కలుషిత తాగు నీటి వల్ల 36 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు.

హెపటైటిస్‌తో చాలా మంది బాధపడుతున్నారు. నగరంలోని మూడు ప్రైవేట్ హాస్పిటల్స్‌లో వీరు చికిత్స పొందుతున్నారు. నీట్ కోసం శిక్షణ పొందుతున్న 18 ఏళ్ల వైభవ్ రాయ్ చికిత్స పొందుతూ మరణించాడు.

కాగా, ఈ సంఘటనతో స్థానిక అధికారులు అప్రమత్తమయ్యారు. హెపటైటిస్ బారిన పడిన కొందరు విద్యార్థులు కోలుకుంటున్నారని కోటా చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ జగదీశ్ సోని తెలిపారు. 83 నీటి నమూలులు, 18 రక్త నమూనాలు సేకరించినట్లు చెప్పారు. ఈ రక్త నమూనాల్లో హెపటైటిస్ ఏ కేసులు 11, హెపటైటిస్ ఈ కేసు ఒకటి ఉన్నాయన్నారు. దీంతో కోటాలో హెపటైటిస్ కేసులు పెరుగుతున్నట్లు నిర్ధారణ అయ్యిందని వెల్లడించారు.

ఈ నేపథ్యంలో స్థానిక కోచింగ్ సెంటర్లు, హాస్టల్ నిర్వాహకులతో సమావేశం నిర్వహించినట్లు కోటా చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ జగదీశ్ సోని తెలిపారు. వాటర్ ట్యాంక్‌లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, భూగర్భ నీటి ట్యాంకులను శుభ్రం చేయడంతోపాటు ఆర్వో వాటర్ ఫిల్టర్లలో యూవీ ల్యాంప్‌ను అమర్చాలని సూచించినట్లు వెల్లడించారు.

## వరంగల్‌లో క్రెడాయ్ ప్రాపర్టీ షో నిర్వహించడం అభినందనీయం : ఎర్రబెల్లి



హైదరాబాద్, అక్టోబర్ 15:వరంగల్ - హనుమకొండలో రెండురోజుల పాటు నిర్వహించన్నుట్లు క్రెడాయ్ ప్రాపర్టీ షో-2022 రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వరంగల్‌లో ప్రావర్టీ షో నిర్వహించడం అభినందనీమని, నగరవ్యాప్తంగా రియల్టర్లు, బిల్డింగ్ మెటీరియల్ తయారీదారులు, ఆర్థిక సంస్థలను ఒకేతాటిపైకి తీసుకువచ్చేందుకు, రియల్ ఎస్టేట్ రంగంలో అత్యాధునిక ధోరణులను ఒకేచోట ప్రదర్శించేందుకు క్రెడాయ్ చేసిన కృషికి మంత్రి అభినందనలు తెలిపారు. క్రెడాయ్ వరంగల్ ప్రాపర్టీ షోలో 95 స్టాళ్లను ఏర్పాటు చేయగా.. ప్రతి రోజూ 15వేల మందికిపైగా సందర్శకులు వస్తారని అంచనా వేస్తున్నారు.

ప్రాపర్టీ షో లో ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్, అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్, గేటెడ్ కమ్యూనిటీలు, విల్లాలు, గ్రీన్ బిల్డింగ్స్‌తో పాటుగా రిటైల్, కమర్షియల్ కాంప్లెక్స్‌పై ప్రత్యేకంగా దృష్టిసారించనున్నారు. గృహ రుణ అవకాశాలపై సమాచారంతో పాటు, వాటిని ఎలా పొందవచ్చనే సమాచారాన్ని షోకు వచ్చే సందర్శకులు పొందే అవకాశం ఉంటుంది. షోలో విలువ ఆధారిత గృహాలతో పాటుగా లగ్జరీ గృహాలు సైతం ప్రదర్శించనున్నారు. ప్రావర్టీ షోలో వరంగల్, హనుమకొండ, కాజీపేట మూడు నగరాల్లో అపార్ట్‌మెంట్లు, విల్లాలు, ప్లాట్లు, వాణిజ్య స్థలాలు వంటి అత్యుత్తమ రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులకు ఒకే గొడుగు కింద తెలుసుకునేలా ప్రాపర్టీ షో ద్వారా మంచి అవకాశం లభించిందని మంత్రి తెలిపారు.

వేగవంతమైన వృద్ధితో రియల్ ఎస్టేట్ రంగం ఆశించిన ధరల పెరుగుదల నుంచి ప్రయోజనం పొందేందుకు, ఉత్తమమైన ఆస్తిని గుర్తించడానికి గృహ కొనుగోలు దారులను సులభతరం చేయడానికి ప్రాపర్టీ షోలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత రియల్ ఎస్టేట్ రంగం అద్భుతమైన ప్రగతిని సాధించినట్లు మంత్రి తెలిపారు. తెలంగాణలో శాంతిభద్రతలు, ప్రశాంత వాతావరణం ఉండడంతో అనేక సంస్థలు పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయన్నారు. దీంతో రియల్ ఎస్టేట్ రంగంలో ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. వరంగల్ నగరంలో ప్రస్తుతం రూ.2,860 కోట్ల విలువైన 84 ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని చెప్పారు. ఈజ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్, టీఎస్ -బీపాస్ విధానాలతో పారిశ్రామికరంగంలో నిర్మాణ అనుమతులు ఏ రాష్ట్రంలో లేనివిధంగా వెంటనే ఇవ్వడం జరుగుతుందన్నారు. హైదరాబాద్ మహానగరం తర్వాత వరంగల్ నగరంపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టడంతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మెడికల్ హబ్‌గా మార్పు, సాఫ్ట్‌వేర్ సంస్థలు, మెగా టెక్స్‌టైల్ పార్క్, ఎన్ఐటీ లాంటి విశ్వవిద్యాలయాలు ఉండడంతో రియల్ ఎస్టేట్ రంగ అభివృద్ధికి అపార అవకాశాలున్నాయన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్, తెలంగాణ క్రెడాయ్ ప్రెసిడెంట్ ప్రేమ్‌సాగర్‌రెడ్డి, వరంగల్ ప్రెసిడెంట్ సత్యనారాయణరెడ్డి, జనరల్ సెక్రెటరీ మనోహర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రవీందర్‌రెడ్డి, యూత్ వింగ్ కన్వీనర్ వరుణ్ అగర్వాల్ పాల్గొన్నారు.

## ఫరీదాబాద్ సిజిఎస్‌టీ ఎగవేత నిరోధక బృందం "గ్రీన్ వారియర్స్" 21 గోడౌన్లలోని అక్రమ బాణసంచా రాకెట్‌ను ఛేదించింది. దాదాపు రూ. 51 లక్షలను స్వాధీనం చేసుకుంది.

న్యూఢిల్లీ, అక్టోబర్ 15:ఫరీదాబాద్ సిజిఎస్‌టీ కమిషనరేట్ ఎగవేత నిరోధక శాఖ, పంచకుల సిజిఎస్‌టీ జోన్‌కు అందిన సమాచారం ప్రకారం హర్యానాలోని పల్వాల్ జిల్లా బఘెలా గ్రామంలో ఉన్న ఎం/ఎస్ ఆర్.పి. ఎంటర్‌ప్రైజెస్ బల్లభ్‌ఘర్‌లోని సిపి గేట్ వద్ద అదనపు ప్రాంగణంలో రిజిస్టర్డ్ ప్రధాన వ్యాపార స్థలాన్ని కలిగి ఉన్నట్లు తెలిసింది. ఇన్వాయిస్ లేకుండా ఈ సంస్థ బాణాసంచా కొనుగోలు మరియు అమ్మకం చేస్తోంది. దీంతో ఎగవేత ఫరీదాబాద్ కమిషనరేట్ పరిధిలోని సిజిఎస్‌టీ బృందం సిజిఎస్‌టీ చట్టం, 2017లోని సెక్షన్ 67 (2) ప్రకారం 12 అక్టోబర్, 2022న ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. సోదాలు రాత్రంతా కొనసాగాయి.

హర్యానాలోని పల్వాల్ జిల్లా బఘెలా గ్రామంలోని ప్రధాన నమోదిత ప్రధాన వ్యాపార స్థలంలో 21 గోడౌన్‌లు ఉన్నాయి. అత్యంత మారుమూలన ఉన్న ఈ ప్రాంతానికి విద్యుత్తు సదుపాయం కూడా లేదు. సరైన రోడ్డు కూడా లేకపోవడంతో ఎగవేత నిరోధక అధికారులు ట్రాక్టర్లపై అతికష్టమ్మీద అక్కడికి చేరుకున్నారు.

ఎగవేత నిరోధక అధికారులు చెప్పిన ప్రాంగణంలో కోట్ల విలువైన బాణసంచా పటాకులు ఉన్నాయని గుర్తించి వాటిని సీజ్ చేసి సీజ్ చేశారు. వాటితో పాటుపెద్ద ఎత్తున జిఎస్‌టీ ఎగవేతను సూచించే "కచ్చి పర్చి మరియు ఇతర పత్రాల"తో పాటుగా లెక్కలోకి రాని రూ. యాభై లక్షల ఎనభై ఎనిమిది వేల (50.88 లక్షలు) నగదును కూడా స్వాధీనం చేసుకున్నారు. జిఎస్‌టి ఎగవేసిన పరిమాణీకరణ మరియు తదుపరి పరిశోధనలు జరుగుతున్నాయి.

అమల్లోకి వచ్చిన గౌరవనీయులైన సుప్రీం కోర్ట్ మరియు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) ఆదేశాల ఆధారంగా గ్రీన్ క్రాకర్స్ మినహా అన్ని రకాల ఫైర్ క్రాకర్ల తయారీ, అమ్మకం మరియు వాడకాన్ని నిషేధించాలని హర్యానా ప్రభుత్వం ఆదేశించింది.

ఈ సెర్చ్ ఆపరేషన్ సిబిఐసి మరియు డిఆర్ఐ,డిజిజిఐ, ఎగవేత నిరోధక శాఖలు పన్ను ఎగవేతను మాత్రమే కాకుండా దేశ పర్యావరణాన్ని కూడా కాపాడుతున్నాయని మరోసారి రుజువు చేశాయి. ఈ సంప్రదాయాన్ని అనుసరించి, ఎగవేత నిరోధక శాఖ, సిజిఎస్‌టి కమిషనరేట్ ఫరీదాబాద్, "గ్రీన్ వారియర్స్"గా కూడా తన బాధ్యతను చాలా శ్రద్ధగా నిర్వర్తించింది.

## వివిధ రాష్ట్రాలలో లాజిస్టిక్స్ ఈజ్ (లీడ్స్) 2022 సర్వే నివేదికను ప్రారంభించిన వాణిజ్య మంత్రి

న్యూఢిల్లీ, అక్టోబర్ 15:కేంద్ర వాణిజ్యం, పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ మరియు జౌళి శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ మాట్లాడుతూ ప్రధానమంత్రి గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ ద్వారా లాజిస్టిక్స్ సామర్థ్యాన్ని మెరుగుపరచడం ద్వారా రూ. ఏటా 10 లక్షల కోట్లు ఆదా అవుతుంది. జాతీయ మాస్టర్‌ప్లాన్‌ను రూపొందించిన అనంతరం మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని గతిశక్తిపై ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన జాతీయ వర్క్‌షాప్‌లో ఆయన ప్రసంగించారు. ఈ వర్క్‌షాప్ ఇప్పటి వరకు ప్రధాని గతిశక్తి సాధించిన పురోగతి మరియు విజయాలు మరియు ముందుకు సాగే మార్గాలపై దృష్టి సారించింది.

సామాజిక రంగంలో మెరుగైన మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం పీఎం గతిశక్తిని ఎక్కువగా ఉపయోగిస్తున్నారని, తద్వారా దేశంలోని ప్రతి పౌరుడికి సాంకేతిక ఫలాలను అందజేస్తున్నారని, సామాన్యుల జీవన సౌలభ్యాన్ని మెరుగుపరుస్తున్నామని శ్రీ గోయల్ అన్నారు. రాబోయే సంవత్సరాల్లో భారతదేశ భవిష్యత్తును పీఎం గతిశక్తి పునర్నిర్వచించనుందని మంత్రి అన్నారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మాటలను ఉటంకిస్తూ, మౌలిక సదుపాయాల అభివృద్ధిలో దేశం చేస్తున్న కృషికి ప్రధానమంత్రి గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ 'గతి' మరియు 'శక్తి' రెండింటినీ కలిపి అందిస్తుందని ఆయన అన్నారు.

జాతీయ మాస్టర్ ప్లాన్ మనం పని చేసే విధానాన్ని మరియు మన పని ఫలితాలను మారుస్తుంది మరియు ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని శ్రీ గోయల్ అన్నారు. పీఎం గతిశక్తిని సాధ్యమైనంత వరకు ఉపయోగించుకునేందుకు రాజకీయ విభేదాలకు అతీతంగా దేశం మొత్తం ఏకతాటిపైకి వచ్చిందని ఆయన గమనించారు. దేశంలో వేగవంతమైన అభివృద్ధి మరియు ప్రగతి ని ప్రోత్సహించే శక్తివంతమైన చొరవ గా చరిత్రలో ప్రధానమంత్రి గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ స్థానం పొందగలదని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. పీఎం గతిశక్తి దేశానికి మరియు సమాజానికి చేసిన సేవగా మేము భావిస్తున్నామని ఆయన అన్నారు.

వార్షికోత్సవ వేడుకలను భవిష్యత్ ప్రణాళికలను రూపొందించుకోవడానికి మరియు సృజించుకోవడానికి అవకాశంగా ఉపయోగించుకోవాలని శ్రీ గోయల్ అభిప్రాయపడ్డారు. మెరుగైన, మరింత పొదుపుగా మరియు సమయానుకూలమైన ప్రణాళిక కోసం ప్రధానమంత్రి గతిశక్తిని ఉపయోగించుకునే మార్గాలను అన్వేషించాలని లబ్ధిదారులందరినీ ఆయన కోరారు.

పైప్‌లైన్‌లు, 29,040 సర్క్యూట్‌లు కిలోమీటర్లు, మరియు భారతదేశ రైల్వే నెట్‌వర్క్ ద్వారా నిర్వహించబడుతున్న 200 మిలియన్ టన్నుల వస్తు రవాణా ప్రధానమంత్రి గతిశక్తి విధానాన్ని అనుసరించి నిర్మించబడింది.

ప్రధాని జాతీయ మాస్టర్ ప్లాన్ యొక్క యంత్రాంగం ద్వారా లాజిస్టిక్స్ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి ప్రధాని గతిశక్తి కింద ఉక్కు, బొగ్గు, ఎరువులు అలాగే ఆహారం మరియు ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ వంటి రంగాలలో క్లిష్టమైన మౌలిక సదుపాయాల అంతరాలను తొలగించే 197 ప్రాజెక్ట్‌లను గుర్తించి పరిశీలించారు. నేషనల్ మాస్టర్ ప్లాన్‌తో అనుసంధానించబడిన పి ఎం జి పోర్టల్ ద్వారా 11 నెలల్లో 1300 అంతర్-మంత్రిత్వ సమస్యలు పరిష్కరించబడ్డాయి.

లాజిస్టిక్స్ ఈజ్ అక్రాస్ డిఫరెంట్ స్టేట్స్ (లీడ్స్) 2022 సర్వే నివేదికను కూడా మంత్రి ఆవిష్కరించారు. లీడ్స్ అనేది మొత్తం 36 రాష్ట్రాలు మరియు యూ టీ లలో లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాలు, సేవలు మరియు మానవ వనరులను అంచనా వేయడానికి స్వదేశీ డేటా-ఆధారిత సూచిక.

లీడ్స్ ఇప్పటికే ఉన్న లాజిస్టిక్ సామర్థ్యాలపై వివిధ తుది-వినియోగదారు లబ్ధిదారులతో అనుసంధానం ద్వారా ప్రజాభిప్రాయాన్ని తెలుసు కోవడానికి పనిచేస్తుంది మరియు మరింత మెరుగుదల కోసం సిఫార్సులను అందజేస్తుంది. లీడ్స్ రాష్ట్రాలలో ప్రస్తుతం ఉన్న లాజిస్టిక్స్ సౌలభ్యం యొక్క పనితీరు పై ప్రజాభిప్రాయాన్ని తెలుసు కోవడానికి ఉపయోగిస్తుంది.

లీడ్స్ 2022 దేశవ్యాప్తంగా 2100 కంటే ఎక్కువ మంది లబ్ధిదారులనుండి 6500 కంటే ఎక్కువ ప్రతిస్పందనలను స్వీకరించింది. మునుపటి సంస్కరణల వలె కాకుండా, అన్ని రాష్ట్రాలకు ర్యాంకింగ్ సిస్టమ్‌లపై ఆధారపడిన లీడ్స్ యొక్క వర్గీకరణ-ఆధారిత గ్రేడింగ్‌ను లీడ్స్ 2022 స్వీకరించింది. నిర్దిష్ట క్లస్టర్‌లోని అగ్ర రాష్ట్రం/ యూ టీ తో పోల్చితే రాష్ట్రం లేదా యూ టీ ఎంత బాగా పనిచేసింది అనే అంచనా కోసం భూభాగాలను రాష్ట్రాలను ఇప్పుడు తీరప్రాంత రాష్ట్రాలు, లోతట్టు ప్రాంతాలు/భూపరివేష్టిత రాష్ట్రాలు, ఈశాన్య రాష్ట్రాలు మరియు యూనియన్ అనే నాలుగు వర్గాల క్రింద వర్గీకరించారు.

పనితీరు ఆధారంగా చేసుకుని రాష్ట్రాలను 90% లేదా అంతకంటే ఎక్కువ శాతం సాధించిన రాష్ట్రాలు/ యూ టీ లు, ఫాస్ట్ మూవర్స్: 80% నుండి 90% మధ్య శాతం స్కోర్‌లను సాధించిన రాష్ట్రాలు/ యూ టీలు, మరియు ఆస్పైరర్లు: 80% కంటే తక్కువ శాతం స్కోర్‌లను సాధించిన రాష్ట్రాలు/యూ టీ లు అచీవర్‌లు అనే మూడు కేటగిరీలుగా రూపొందించారు.

లీడ్స్ 2022 సర్వే రిపోర్ట్ ప్రధానమంత్రి గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ (ఖఓఊ-ఔఓఖ) మరియు నేషనల్ లాజిస్టిక్స్ పాలసీ (ఔఒఖ) లకు లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాలు సేవలు మరియు రెగ్యులేటరీ నెట్‌వర్క్ మ్యాపింగ్ చేయడానికి డేటా ఆధారిత మల్టీమోడల్ రవాణా కనెక్టివిటీ లో అంతరాలను తొలగించే ప్రాజెక్టుల నిర్మాణం లో సహాయం చేస్తుంది. లీడ్స్ రాష్ట్రం/ యూ టీ లలో రవాణా సామర్థ్యాన్ని పెంచే విధంగా రవాణా కనెక్టివిటీ లో అంతరాలను తొలగించే ప్రాజెక్టుల ను గుర్తించడం లో వాటి నిర్మాణం లో అనుసంధాన వేదిక గా పని చేస్తూనే ఉంది.

## దీర్ఘకాలం వాయు కాలుష్యానికి గురైతే లావైపోతారు..!

న్యూయార్క్, అక్టోబర్ 15: వాయు కాలుష్యంతో పలు అనారోగ్యాలు వెంటాడుతతాయని శాస్త్రవేత్తలు ఇప్పటికే గుర్తించగా కాలుష్యానికి ఎక్కువ కాలం గురైన మహిళలు బరువు పెరగడం, బాడీ మాస్ ఇండెక్స్‌లో వ్యత్యాసాలు, శరీరంలో కొవ్వు పేరుకుపోవడం వంటి ముప్పు ఎదుర్కొంటారని తాజా పరిశోధనలో వెల్లడైంది. మధ్యవయసు మహిళల్లో అధిక బరువు, కొవ్వు సమస్యలకు వాయు కాలుష్యానికి సంబంధం ఉందని అమెరికాలోని మిచిగాన్ యూనివర్సిటీ పరిశోధకుల అధ్యయనంలో తేలింది.

దీర్ఘకాలం వాయు కాలుష్యానికి లోనైన 40, 50 ఏండ్ల వయసు మహిళల్లో వారి శరీర పరిమాణం, బరువు పెరిగినట్టు వెల్లడైందని జర్నల్ డయాబెటిస్ కేర్‌లో ప్రచురితమైన అధ్యయనం వెల్లడించింది. 50 ఏండ్ల సగటు వయసున్న పలు దేశాల మహిళలపై ఈ అధ్యయనం చేపట్టారు.

వాయు కాలుష్యం వల్ల ఎదురయ్యే సమస్యలను అధిగమించడంలో శారీరక వ్యాయామం దీటుగా పనిచేస్తుందని కూడా పరిశోధన తెలిపింది. అయితే మధ్యవయసు మహిళలపై ఈ పరిశోధన దృష్టి సారించినందున అధ్యయన వివరాలను ఇతర వయసుల మహిళలు, పురుషులకు వర్తింపచేయలేమని యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ఎపిడెమాలజీ రీసెర్చి ఇన్వెస్టిగేటర్ జిన్ వాంగ్ పేర్కొన్నారు.

## తిరుమలలో శ్రీవారి సర్వదర్శనానికి 18 గంటల సమయం

తిరుపతి, అక్టోబర్ 15: తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. కంపార్టుమెంట్లన్నీ నిండి ఏటీజీహెచ్ వరకు భక్తులు వేచిఉన్నారు. వీరికి సర్వదర్శనానికి 18 గంటల సమయం పడుతుందని టీటీడీ అధికారులు తెలిపారు. నిన్న శ్రీవారిని 68,675 మంది భక్తులు దర్శించుకోగా 32,533 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.82 కోట్లు ఆదాయం వచ్చిందని తెలిపారు.టీటీడీ రవాణా శాఖ తిరుమల విభాగంలో ప్రతి ఏటా నిర్వహించే ఆయుధపూజ స్థానిక వర్క్‌షాపులో ఘనంగా జరిగింది. టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలలోని వివిధ టీటీడీ వాహనాలకు పుష్పగుచ్ఛాలు, అరటి తోరణాలతో సంప్రదాయబద్ధంగా అలంకరించారు. శ్రీవారి విగ్రహానికి పూజలు నిర్వహించి ప్రసాదాలు పంపిణీ చేశారు.

## స్మశాన వాటికను ప్రారంభించిన టీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఈదురు ఐలయ్య



మహబూబాబాద్, అక్టోబర్ 15 (నేటినిజం ప్రతినిధి): పెద్ద వంగర మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన వైకుంఠ దామాన్ని స్థానిక సర్పంచ్ దుంపల జమున తెరాస మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో చనిపోయిన పార్థివ దేహాలను ఖననం చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన వైకుంఠ దామలు ఎంతోగానో ఉపయోగపడుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థానం చైర్మన్ రాంచంద్రయ్య శర్మ, నాయకులు శ్రీరాం సుదీర్, బొమ్మెరబోయిన రాజు, ఉపసర్పంచ్లు నానాభాల సోమల్లు శ్రీరాం రాము, డైరెక్టర్ అనపురం రవి, వార్డు సభ్యులు పాశం పరుశరామ్, ముస్కు మహేందర్, నీలం రవళి సతీష్, పొన్నాల ఇందిర వెంకన్న, పెద్ది సంతోష్, నానాభాల కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు నీలం సోమయ్య, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ముజీబ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, దుంపల సమ్మయ్య,గౌడ సంఘం ఉపాధ్యక్షులు బొమ్మెర మదార్, బయన ధర్మాపాల్, జిలుకర సందీప్, దుంపల నరసింహ, సోమ యాకయ్య, పాశం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు..

## పైభాగాన శ్రీహరి అని రాసి.. కింద మందుల పేర్లు రాయాలి: మధ్యప్రదేశ్ సీఎం

భోపాల్, అక్టోబర్ 15: వైద్యులు రాసే మెడికల్ ప్రిస్క్రిప్షన్‌కు సంబంధించి మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఒక కొత్త భాష్యం చెప్పారు. మెడికల్ ప్రిస్క్రిప్షన్‌ను వైద్యులు ఇంగ్లిష్‌కు బదులుగా హిందీలో ఎందుకు రాయకూడదని ప్రశ్నించారు. క్రోసిన్ మందు రాయాలనుకున్నప్పుడు హిందీలో క్రోసిన్ అని రాస్తే వచ్చే సమస్య ఏముంటుందని అన్నారు. ఇక నుంచైనా వైద్యులు హిందీలోనే మెడికల్ ప్రిస్క్రిప్షన్ రాయడం అలవాటు చేసుకోవాలని సూచించారు.

భోపాల్‌లోని భారత్ భవన్‌లో జరిగిన హిందీ వ్యాఖ్యాన్ కార్యక్రమంలో పాల్గొన్న శివరాజ్‌సింగ్ చౌహాన్ తన ప్రసంగంలో పై వ్యాఖ్యలు చేశారు. మెడికల్ ప్రిస్క్రిప్షన్‌ను హిందీలో రాయడం మాత్రమే కాదని.. ప్రిస్క్రిప్షన్ పైభాగాన శ్రీహరి అని రాసి, కింద మందుల పేర్లు రాస్తే బాగుంటుందన్నారు. తాను ఆంగ్ల భాషకు వ్యతిరేకం కాదని, అయితే జాతీయ భాష అయిన హిందీకి అధిక ప్రాధాన్యం ఇవ్వాలనేది తన ఉద్దేశమని చెప్పారు.

ఇంగ్లిష్ లేకుండా ఏ పని చేయలేమనే మైండ్‌సెట్ నుంచి ప్రజలు బయటకు రావాలని సూచించారు. కొన్ని దేశాలు తమ జాతీయ భాషల్లోనే అన్ని పనులు చేసుకుంటున్నాయని, శాస్త్రసాంకేతిక రంగాల్లో ఎనలేని అభివృద్ధి సాధిస్తున్నాయని తెలిపారు. రష్యా, జపాన్, జర్మనీ, చైనా దేశాల్లో ఇంగ్లిష్ ఎవరు మాట్లాడుతారని ఆయన వ్యాఖ్యానించారు. వారు తమ మాతృభాషల్లో అన్ని కార్యాలు చక్కబెట్టుకుంటారని అన్నారు. దేశంలో కూడా ఇంగ్లిష్‌కు బదులుగా హిందీని ఎక్కువగా వినియోగించాలని పేర్కొన్నారు.

## గుజరాత్‌లో అఖిల భారత న్యాయ మంత్రులు, కార్యదర్శుల సదస్సు

న్యూఢిల్లీ, అక్టోబర్ 15:కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ అక్టోబర్ నుండి 16వ తేదీ, 2022 వరకు గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో న్యాయ మంత్రులు, న్యాయ శాఖ కార్యదర్శుల అఖిల భారత సదస్సును నిర్వహించనుంది, ఇందులో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన న్యాయ మంత్రులు ఴ న్యాయ కార్యదర్శులు పాల్గొననున్నారు. అక్టోబర్ 15న కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ కిరణ్ రిజిజు ఈ సదస్సులో కీలక ప్రసంగం చేయనున్నారు. న్యాయ మంత్రిత్వ శాఖ చేపట్టిన ఈ చొరవ కారణంగా భారతదేశ న్యాయ వ్యవస్థకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చకు తగిన వేదికను అందిస్తుంది, తద్వారా విధాన రూపకర్తలు దేశ భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్‌ను అభివృద్ధి చేయవచ్చు. ఈ ఈవెంట్ ఆలోచనల మార్పిడికి వేదికను అందిస్తుంది. వివిధ రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలకు వారి ఉత్తమ పద్ధతులను ఇచ్చిపుచ్చుకోవడానికి కూడా అవకాశం కల్పిస్తుంది, తద్వారా దేశంలోని మొత్తం న్యాయ వ్యవస్థను దాని పౌరుల ప్రయోజనాల కోసం ముఖ్యంగా సమాజంలోని బలహీన వర్గాల ప్రయోజనాల కోసం అధునికీకరణ చేయవచ్చు. "సమిష్టి ఴ చైతన్యవంతమైన నూతన భారతదేశం" చేయడానికి వారిని శక్తివంతం చేయడం. పౌరులు ముఖ్యంగా సమాజంలోని బలహీన వర్గాల వారి కోసం "సమిష్టి మరియు ఉత్తేజకరమైన కొత్త భారతదేశం" చేయడానికి వారికి అధికారం కల్పిస్తుంది.

## సైబర్ సెక్యూరిటీ విన్యాసం "పవర్‌ఎక్స్-2022" సంయుక్తంగా నిర్వహించిన సీఈఆర్‌టీ-ఇన్, పవర్-సీఎస్ఐఆర్‌టీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 15:ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సీఈఆర్‌టీ-ఇన్) పవర్-సీఎస్ఐఆర్‌టీల సహకారంతో (విద్యుత్ రంగంలోనికంప్యూటర్ సెక్యూరిటీ ఇన్సిడెంట్ రెస్పాన్స్ టీమ్‌లు) 193 ఆహ్వానించబడిన పవర్ సెక్టార్ సంస్థల కోసం సైబర్ సెక్యూరిటీవిన్యాసం "పవర్‌ఎక్స్"ని విజయవంతంగా నిర్వహించారు . ఎక్సర్‌సైజ్ ప్లానర్ టీమ్ ఆఫ్ పవర్-సీఎస్ఐఆర్‌టీల అధికారులు ఈ విన్యాసం నిర్వహించిన రోజున సీఈఆర్‌టీ-ఇన్ టీమ్‌తో పాటు కార్యక్రమం సమన్వయకర్తలుగా పనిచేశారు. ఐటీ ఴ ఓటీ మౌలిక సదుపాయాలలో సైబర్ ప్రేరిత సైబర్ సంఘటనను గుర్తించడం, విశ్లేషించడం మరియు ప్రతిస్పందించడం" అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐటీ ఴ ఓటీ మౌలిక సదుపాయాలలో సైబర్ ప్రేరిత అంతరాయాన్ని రక్షించడం" అనే ఇతివృత్తంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. "పవర్‌ఎక్స్" విన్యాసం సీఈఆర్‌టీ-ఇన్ దాని ఎక్సర్‌సైజ్ అనుకరణ వేదికపై హోస్ట్ చేయబడింది. వివిధ పవర్ సెక్టార్ యుటిలిటీస్ నుండి దాదాపు 350+ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




